






# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 15, జూన్ 2025 | 16 పేజీలు


## గూడు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మిస్తాం

16వ పేజీలో

## స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యం

ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

16వ పేజీలో








# ఉద్యోగాలు తెచ్చిన తంటా.. అవుతుంది పెంట..

## ■ శ్రీపాద భవన్ సాక్షిగా ఇద్దరూ కాంగ్రెస్ నాయకుల కొట్లాట






రామగిరి ప్రభాతవార్త:

రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలోనే మంథని నియోజకవర్గం నెంబర్ వన్ స్థాయికి తీసుకురావాలని,తన నియోజకవర్గంలో విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో ఉండాలని ,విద్యార్థుల తల్లిదండ్రుల కల నెరవేర్చే దిశగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మరొక జెఎన్టియు కళాశాలను మంథని కి తీసుకువచ్చి ఔరా అనిపించుకున్నారు.కాగా మంథని జేఎన్టీయూహెచ్ లో ఉద్యోగ నియామకాల వ్యవహారం కాంగ్రెస్ నాయకులు చెప్పులతో కొట్టుకునే వరకు వచ్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జేఎన్టీయూలో పనిచేస్తున్న ఉద్యోగులను(కాంగ్రెస్ కార్యకర్తలను) తొలగించి బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వ్యక్తులకు అవకాశం కల్పించారు.ఈ క్రమంలో ఇటీవల కొంతమంది పాత ఉద్యోగులను తిరిగి జేఎన్టీయూలో నియామకం చేపట్టగా పన్నూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడైన మాజీ ఉద్యోగికి ఉద్యోగం ఇప్పించలేదనే విషయంలో మాజీ ప్రజా ప్రతినిధి ఇద్దరు కొట్టుకునే స్థితికి వచ్చిన విషయం కాస్త బట్టబయలైంది. ఇటీవల విధుల్లో చేరిన వారిని ఇతర డిపార్ట్మెంట్లోకి మార్చగా అప్పుడు తాను ఇదే కోరితే ఎందుకు ఒప్పుకోలేదని జేఎన్టీయూలో ఒక కీలక ఉద్యోగిని అతను ప్రశ్నించాడు.విషయం తెలిసినా అదే గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధి నువ్వెందుకు జెఎన్టియు కళాశాలకు వెళ్తున్నావని, ఎందుకు అందర్నీ కలుస్తున్నావని నిడదీయడంతో ఓపిక నశించి అసలే ఉద్యోగం రాని కోపంలో ఉన్న సదరు మాజీ ఉద్యోగి నన్ను అడగడానికి అసలు నువ్వు ఎవరివి, నీకేం అధికారం ఉందని అనడంతో గొడవ కాస్త పెద్దగా అయ్యి ఒకరినొకరు దూషించుకుంటూ చెప్పులతో కొట్టుకునే వరకు వచ్చింది.ఈ విషయం బయటికి వస్తే పార్టీ పరువు పోతుందని అక్కడే ఉన్నటువంటి ఇతర కాంగ్రెస్ నాయకులు ఇద్దరినీ సముదాయించినట్టు విశ్వసనీయ సమాచారం. మంత్రి శ్రీధర్ బాబు తాను మంత్రిగా ఉన్నప్పుడే నియోజకవర్గ అభివృద్ధి కోసం,విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడానికి అప్పుడున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, సింగరేణి సంస్థను ఒప్పించి తెప్పించిన జేఎన్టీయూహెచ్ మంథని కళాశాల పలు వివాదాలకు కారణం అవుతుంది.ఇంకా ముందు ముందు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకుంటాయో చూడాల్సిందే.

## వ్యక్తిగత దాడులకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు

### ■ సుంకర రమేష్



జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

వ్యక్తిగత దాడులకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, కావాలని కాంగ్రెస్ పార్టీని బదనాం చేయాలని చూస్తున్న వారిపై క్రమ శిక్షణ చర్యలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకర రమేష్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్నటువంటి దాడులు ఇల్లందకుంట కావచ్చు అదే విధంగా నిన్న మొన్న జరిగిన కొత్తపెల్లి లో జరిగిన దాడులకు మా కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధాలు లేదని వారు వారి వ్యక్తిగత కారణాలవల్ల దాడులు చేసుకుంటున్నారని తెలిపారు. కొంత మంది కావాలని పార్టీని, మా నాయకున్ని బద్నాం చేస్తూ ఇక్కడ గ్రూపు రాజకీయాలు నడుస్తున్నాయని, అపోహాలు వెల్లబుచ్చుతున్నారనీ ఈ నియోజకవర్గంలో ఒకే నాయకుడు ఒకే జెండా ఆయనే మా వొడితల ప్రణవ్ బాబు అని తెలిపారు. ఇక్కడ గతంలో పోటీ చేసినటువంటి నాయకులు బల్మూరి వెంకట్ పేరు చెప్పి బద్నాం చేస్తున్నారని, ఆయన ప్రభుత్వంలో మంచి ఉన్నతమైన పదవి ఎమ్మెల్సీగా ఉన్నారని, వారిని కావాలని ఈ ప్రాంతం నుంచి కొంత మంది బద్నాం చేస్తూ పబ్బం గడుపుతున్నారని ఆన్నారు. అదే విధంగా ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుండి కార్యకర్తల వెంట ఉండి పార్టీని నడుపుతూ పార్టీ కార్యక్రమాలు చేస్తున్నటువంటి పత్తి కృష్ణారెడ్డి మీద కొంత మంది కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తూ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ వ్యక్తులను పార్టీ నాయకత్వం ఖచ్చితంగా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

చెన్నారావుపేట, జూన్ 14, ప్రభాతవార్త

క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఇవో సరళ తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్రంలోని హకీంపేట, కరీంనగర్, అదిలాబాద్‌లోని విద్యా పాఠశాలల్లో నాల్గో తరగతి ప్రవేశానికి అవకాశం ఉందన్నారు. ముందుగా విద్యార్థులు ఈ నెల 15 సాయంత్రం లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2016 సెప్టెంబర్, 2017 జులై మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులన్నారు. కాగా కాగా ఎంపిక కోసం ఈ నెల 18న జల్లి పాఠశాలలో మండల స్థాయి ఎంపిక ఉన్నందున ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు.

## వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు

వీణవంక, ప్రభాత వార్త:



వాసవి వనిత క్వీన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో డాన్ టు డెస్క్ లో భాగంగా వాసవి డయాగ్నోస్టిక్స్ వారి సహకారంతో వీణవంక శివాలయంలో ఏర్పాటు చేసి న ఉచిత మధుమేహ నిర్ధారణ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కొన్ని రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం రిటైర్డ్ ఆర్మీ జవాన్ గా పని చేసి పింగిలి మల్లారెడ్డి, ఓరం వెంకటయ్యలను సత్కరించడం జరిగింది. చెప్పులు కుట్టె, మోచి పని చేస్తున్న వారికి గొడుగులు క్లబ్ వారు అందజేశారు. అనంతరం నిత్యావసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. సరస్వతి పథకం కింద 100 లాంగ్ నోట్ బుక్స్ ని నిరు పేద విద్యార్థులకి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో దాదాపు 50 మంది షుగర్ పరీక్షలు చేయించుకున్నారు.

## విద్యుత్ ఒప్పంద ఉద్యోగికి తీవ్ర గాయాలు

నల్లబెల్లి, జూన్ 14, ప్రభాతవార్త

సబ్ స్టేషన్ ఆపరేటర్ నిర్లక్ష్యానికి విద్యుత్ షాక్ తగిలి గాయాల పాలైన సంఘటన మండలంలోని పంతులుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం మండలంలోని పంతులుపల్లి గ్రామానికి చెందిన నీలం శ్రీనివాస్ అనే విద్యుత్ ఒప్పంద ఉద్యోగి విద్యుత్ కార్మికుడిగా సేవలందిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మేడపల్లి విద్యుత్ ఉపకేంద్రం నుంచి లైన్ క్లియర్ కోసం అనుమతి తీసుకొని శివారు లైన్ తండాలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మరమ్మత్తులు చేస్తున్నాడు. ఈ క్రమంలో సబ్ స్టేషన్ ఆపరేటర్ బాసు అనే వ్యక్తి విధుల్లో నిర్లక్ష్యం వ్యవహరించి విద్యుత్ ఆన్‌చేయడంతో శ్రీనివాస్ విద్యుద్ఘాతానికి గురై క్రిందపడిపోవడంతో గాయాలైన పాలైన శ్రీనివాస్‌ను స్థానికులు 108 ద్వారా నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి హన్మకొండ ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఇలా నిర్లక్ష్యంగా విధుల్లో వ్యవహరించిన వ్యక్తిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత శ్రీనివాస్‌కు మెరుగైన వైద్యం అందించి అన్ని విధాలుగా ఆదుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మంథని వార్త

## టియుడబ్ల్యూజే ఎన్నికల్లో మంథని ప్రెస్ క్లబ్ హవా

మంథని ప్రభాతవార్త:







తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజే) పెద్దపల్లి జిల్లా ఎన్నికల్లో మంథని ప్రెస్ క్లబ్ సభ్యులు హవా కొనసాగించారు. శనివారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్ లో జరిగిన జిల్లా కమిటీ నూతన కార్యవర్గ ఎన్నికల్లో మంథని ప్రెస్ క్లబ్ సభ్యులు పలు పదవు లకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా కొమురోజు చంద్రమోహన్, కోశాధికారిగా తగరం రాజు, ఈసీ మెంబర్ గా లక్కాకుల నాగరాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, ఉపాధ్యక్షులు బర్ల సంపత్, సహాయ కార్యదర్శి గంధం అంజిబాబు లు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది

### ◗టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి మార్త రాములు

గోదావరిఖని, ప్రభాతవార్త:




మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలను వేగంగా అమలు జరుగుతున్న ఈ స్థితిలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం పోరాడాల్సి న సమయం ఆసన్నమైందని టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి మార్త రాములు అన్నారు. అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామంలో టియుసిఐ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం మరింత ఐక్యంగా పోరాడవలసి ఉందని అన్నారు. గత దశాబ్ద కాలం ఉద్యమాన్ని సమీక్షి ంచుకొనీ, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం కోసం టీయుసీఐ మొదటి మహాసభను నిజామాబాద్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆడెపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, పెండ్యాల ఓదెలు, టీ.కనకయ్య, భీమయ్య, రాజలింగు, లక్ష్మీ ్ర మల్లు, టి మల్లేష్, లక్ష్మారెడ్డి, చిలికాని మల్లయ్య, పెద్దపల్లి సదయ్య, సఫాయి వెంకటేష్, ఎం.పోసన్న, ఏ.పోచన్న పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన మదర్ థెరిస్సా మహిళా మండలి కమిటి

నల్లబెల్లి, జూన్ 14, ప్రభాతవార్త


నల్లబెల్లి మండలంలో నూతనంగా ఎన్నికైన మదర్ థెరిస్సా మహిళా మండలి కమిటి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్, మండల యూత్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏడకుల సంపత్‌రెడ్డి, జిల్లా మునేందర్, జంగిలి మోహన్, అజ్మీర తిరుపతి,

# కారు రూపంలో కబలించిన మృత్యువు..

◆కొనుగోలు చేసిన రోజు కాటికి...
◆ముగ్ధంపూర్ వద్ద రోడ్డు ప్రమాదంలో ఒక్కరి మృతి
◆ఇద్దరికీ తీవ్ర గాయాలు..
◆ లక్ష్మీపూర్ లో విషాదం...

కరీంనగర్ క్రైమ్/మానకొండూరు ,ప్రభాతవార్త:

కారు కొనుగోలు చేసి కుటుంబాన్ని సాకుతానని గంపెడు ఆశతో సెకండ్ హ్యాండ్ కారును కొనుగోలు చేసిన యువకుడిని రోడ్డు ప్రమాదం కబళించింది.కొనుగోలు చేసిన కారును ఇంటికి తీసుకువచ్చి, స్నేహితులతో కలిసి సుల్తానాబాద్ కు పని నిమిత్తం వెళ్లి కరీంనగర్ వైపు వస్తుండగా మొగ్ధంపూర్ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ సమీపంలో ప్రధాన రహదారిపై గుర్తుతెలియని లారీ కారును ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మానకొండూరు మండలం లక్ష్మీ ్మపూర్ గ్రామానికి చెందిన సుంక సందీప్ (26) అనే యువకుడు కార్ డ్రైవర్ గా పనిచేసుకుంటూ జీవిస్తున్నాడు. స్వతంగా సెకండ్ హ్యాండ్ కారు కొనుక్కొని నడుపుకోవాలనే తన ఆశయం మేరకు శుక్రవారం రోజు రంగపేట గ్రామంలో ఓ వ్యక్తి వద్ద సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు చేసి ఇంటికి వెళ్ళాడు. తన బంధువును సుల్తానాబాద్ లో దించేందుకు గ్రామానికి చెందిన రాపాక సుభాష్ ( కాంగ్రెస్ యువజన నాయకుడు), అంతగిరి శేఖర్ అందరూ కలిసి సుల్తానాబాద్ కి వెళ్లి అక్కడి నుండి పని నిమిత్తం అర్ధరాత్రి



ఒంటి గంట సమయంలో కరీంనగర్ వైపు కారులో వస్తుండగా కరీంనగర్ పెద్దపల్లి ప్రధాన రహదారి పై మొగ్ధంపూర్ ప్రభుత్వ హైస్కూల్ వద్ద గుర్తుతెలియని లారీ ఢీకొని వెళ్లడంతో డ్రైవింగ్ చేస్తున్న సందీప్ కు తల భాగం బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కారు వెనకాల కూర్చున్న రాపాక సుభాష్, అంతగిరి శేఖర్ కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లక్ష్మీ ్మపూర్ లో సందీప్ అంత్రక్రియలు సాయంత్రం కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సంఘటనతో లక్ష్మీ ్మపూర్ గ్రామంలో విషాద ఛాయలు నెలకొంది.

## తబితాలో పిల్లలకు అన్నదానం, స్వీట్ల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:



సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం విజయ పెళ్లిరోజు సందర్భంగా రామగుండం తబితా ఆశ్రమంలో సామాజిక కార్యకర్త మద్దెల దినేష్ పిల్లలందరికి భోజనాలు, స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదనందం కమ్యూనిస్ట్ పార్టీలో సాధారణమైన కార్యకర్త నుండి జిల్లా కార్యదర్శిగా ఎదిగిన వ్యక్తి అని, నిత్యం ప్రజా సమస్యల పోరాడుతు ముఖ్యంగా నిరుపేదలకు నిరంతరం అండగా నిలుస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. అదే విధంగా ప్రజా సమస్యలకై ఏ విధంగా పోరాడుతారో అలాగే పేద ప్రజలకు అండగా ఉంటూ, నిరాశ్రయులకు, అన్నార్థులకు, అనాధలకు చేయూతనిస్తూ తాండ్ర సదానందం విజయ దంపతులు ఎంతో మందికి స్పూర్తి దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో తబితా ఆశ్రమ నిర్వహకులు వీరేందర్ నాయక్, విమల తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

గోదావరిఖని, ప్రభాతవార్త:





యోగాతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఎన్టీపీసీ రామగుండం ఈడి చందన్ కుమార్ సమంత అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఎన్టీపీసీ పిటిఎస్‌లోని జ్యోతి కమ్యూనిటీ హాల్లో ఆరు రోజుల యోగా శిక్షణ శిబిరం శనివారం ప్రారంభం అయ్యింది. ముఖ్య అతిథిగా ఎన్టీపీసీ రామగుండం ఈడి చందన్ కుమార్ సమంత దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగాసానాలపై యోగా శిక్షకులు అవగాహన కల్పిస్తూ వారిచే ఉద్యోగులచే చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ జిఎంలు, డిఎంఎస్ సభ్యులు, అధికారులు, ఉద్యోగులున్నారు

## స్వచ్ఛంద రక్తదాన శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ దవాఖాన రక్త నిధి కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరంను శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య అధికారి అన్న ప్రసన్న కుమారి, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్‌లు ప్రారంభించారు. యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు పాంపాటి శ్రీకాంత్, వీరగోని శ్రీనివాస్, అనిల్, రాజ్ కుమార్, శ్రవణ్ తదితరులున్నారు.

## హిందీ బాషా నేర్చుకోవడం వల్ల దేశంలో ఎక్కడెనా సంబాషించగలం

గోదావరిఖని, ప్రభాతవార్త:



హిందీ బాషా నేర్చుకోవడం వల్ల దేశంలో ఎక్కడెనా సంబాషించగలం, తద్వారా మనుగడను సాగించగలమని ఎన్టీపీసీ హెచ్ఆర్ ఎజిఎం బిజయ్ కుమార్ సిక్దర్ అన్నారు. శనివారం ఎన్టీపీసీ రామగుండం హిందీ బాషపై వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రారంభించి మాట్లాడారు. హిందీ బాష యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వివరించారు. అనంతరం హిందీ భాష నేర్చుకోవడానికి ఉపయోగపడే పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ అధికారులు ప్రవీణ్ కే చౌదరి, జితేంద్ర కుమార్, ఆదేశ్ కుమార్ పాండే తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## రోడ్డు ప్రమాదంలో సింగరేణి అధికారి మృతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3లో రిలే బిలో అండర్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న ఉప్పటి రమేష్ బాబు (35) మృతి చెందాడు. శనివారం యైటింక్లయిన్‌కాలనీలోని చిల్డ్రన్స్ పార్క్ నుండి పోస్ట్ ఆఫీస్ రోడ్డు గుండా ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డుపై వెళ్తున్న ఓ పాపను తప్పించబోయి ్రబెక్ అదుపు తప్పడంతో డివైడర్‌కు బలంగా ఢీకొట్టాడు. దీంతో తలకు బలమైన గాయ్కాలె తీవ్ర రక్త స్రావం అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని గోదావరిఖని టూటౌన్ పోలీసులు సందర్శించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రమాదవ శాత్తు వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి

ఎండపల్లి ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పాత గూడూరులో చోటు చేసుకుంది, ఎస్సై ఉమాసాగర్ తెలిపిన కథనం మేరకు మండలంలోని పాత గూడూర్ గ్రామానికి చెందిన గంధం నారాయణ (50) పాత గూడూరు శివారులోని పడిందం కుమార్ వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు,రోజు వారిలాగే వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి నారుమడికి, ఎండిన పత్తి చేనుకు కరెంటు మోటార్ ద్వారా నీళ్లు పెడదామని వెళుతుండగా, ప్రమాదవశాత్తు కాలుజారి వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు,మృతుని భార్య గంధం వినోద ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమా సాగర్ తెలిపారు.

## మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు గంటల ప్రాతిపదికన బోధించుటకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సుంకరి రవి తెలిపారు. ఖాళీల వివరాలు పిజిటి ఇంగ్లీష్ 1, పిజిటి ఫిజిక్స్ 1, పిజిటి తెలుగు 1 సంబంధిత సబ్జెక్టులో పిజి మరియు బి ఇ డి పూర్తి చేసి ఉండాలన్నారు. టీజీటీ సోషల్ 1, టీజీటీ ఇంగ్లీష్ 2, టీజీటీ ఇంగ్లీష్ 2 సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ, బిఈడి ,టెట్ పాసై ఉండాలి. పిజిటి తెలుగు, పిజిటి ఇంగ్లీష్, టీజీటి హిందీ , టిజిటి ఇంగ్లీష్ వారికి 16వ తేదీ, పిజిటి ఫిజిక్స్, టీజీటీ సోషల్ లకు 17 ,18 వ తేదీ లలో డెమో క్లాసులు నిర్వహించడం జరుగుతుందని అభ్యర్థులు ఒరిజినల్ ,జిరాక్స్ ప్రతులతో హాజరుకావాలని ప్రిన్సిపల్ తెలిపారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ సీఐ చిరంజీవి ఆధ్వర్యంలో అనంతారం-మొగిలిచెర్ల మద్య ఉన్న అటవీ ప్రాంతంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో చిత్తూరు నుండి మహబూబాబాద్‌కు తరలిస్తున్న 180బస్తాల నల్లబెల్లం, 20బస్తాల పటిక, 60లీటర్ల సారాయి, రెండు మొబైల్‌ఫోన్‌లు, భారత్ బెంజ్ వ్యాన్‌ను సీజ్ చేసి సారాయి తయారికి సిద్ధంగా ఉన్న 1000లీటర్ల బెల్లం పానకాన్ని ద్వంసం చేసినట్లు తెలిపారు. సారాయి తయారికి పాల్పడిన ముగ్గురు నిందితులు రేకుల తండాకు చెందిన గుగులోతు అశోక్, మొగిలిచెర్లకు చెందిన నీలం వీరన్న, కోదాడకు చెందిన సంగు నరేష్‌లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరుచగా వారికి 14రోజుల రిమాండ్ విదించినట్లు తెలిపారు. స్వాదీనం చేసుకున్న వాటి విలువ సుమారు 20లక్షలు ఉంటుందని తెలిపారు. సకాలంలో స్పందించి నిందితులను అదుపులోకి తీసుకోవడంలో కృషిచేసినందున వరంగల్ డిప్యూటి కమీషనర్ జి.అంజన్‌రావు, జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్, స్టేషన్ సిబ్బందిని అభినందించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై అశోక్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ మధు, కానిస్టేబుళ్లు శేఖర్, పాలెంరాజ్, శ్రీనివాస్, రవి, వెంకటనర్సయ్య, సత్యనారాయణ, రాజులు పాల్గొన్నారు.

# వార్త రిపోర్టర్ నాగేశ్వర వరప్రసాద్ కు న్యాయం చేయాలంటూ జువ్వాడి నర్సింగరావుకు వినతి

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కథలాపూర్ మండల వార్త దినపత్రిక రిపోర్టర్ వన తడుపుల నాగేశ్వర వరప్రసాద్ కు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ నాగేశ్వర వరప్రసాద్ మెట్ పల్లి మండలంలోని చౌలమద్ది గ్రామ శివారులోని రెడ్డి సంఘం కు చెందిన 42 ఎకరాల భూమి కొన్ని సంవత్సరాల క్రితం కొనుగోలు చేశారు. ఇట్టి భూమి కొనుగోలు సమయంలో బయానాగా రూ.20 లక్షలు, రెండవ శిస్తుగా రూ.40 లక్షలు భూమిని చదును చేయడానికి మరో రూ. 40 లక్షలు, కమిషన్ రూ. 17లక్షలు మొత్తం రూ. కోటి 17లక్షలు ముట్టచెప్పారు. కొన్ని అనివార్య కారణాల వల్ల మిగతా డబ్బులు కట్టే సమయంలో ఆలస్యం అయినందుకు ఆ భూమిని నాగేశ్వర వరప్రసాద్ కు తెలియకుండా ఇతరులకు అమ్మివేశారు. తాను ఎన్నిసార్లు భూమికి సంబంధించిన డబ్బులు ఇవ్వాలని కోరినప్పటికీ డబ్బులు ఇవ్వకుండా వేధించారు. ఈ వేధింపులు తట్టుకోలేక ఈనెల 11న చౌలమద్ది గ్రామంలోని గడ్డం మహేష్ రెడ్డి ఇంటికి వెళ్లి డబ్బులు అడగగా, నానా దుర్భాషలాడి ఏం చేసుకుంటావో చేసుకో అని తెలపడంతో తీవ్ర మనస్థాపానికి గురైన నాగేశ్వర వరప్రసాద్ మహేష్ రెడ్డి ఇంటి వద్దనే



పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో 108 సహాయంతో స్థానిక మెట్పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం జగిత్యాలకు, పరిస్థితి విషమించడంతో కరీంనగర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆర్థికంగా నష్టపోయిన నాగేశ్వర వరప్రసాద్ కు న్యాయం చేయాలని జువ్వాడిని కోరగా న్యాయం చేసేందుకు సుముకత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కటుకం గణేష్ కు ఘన సన్మానం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



మెట్ పల్లి పట్టణంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ ను ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగాసాగర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి కోరుట్ల చుట్టుపక్కల గ్రామాలలో ఎవరికి అవసరం ఉన్న అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడంలో ముందంజలో ఉన్న కటుకం గణేష్ ధన్యజీవి అని ఆయన అభినందించారు.కటుకం గణేష్ కోరుట్ల ప్రాంతానికే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్నికే దిక్సూచిగా మారడం సంతోషదాయకమని ఆయన అభివర్ణించారు.కోరుట్ల పట్టణంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి, నేటికీ 18 సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు.ఒకప్పుడు రక్తం దొరకక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 18 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదానం ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న వ్యక్తి కటుకం గణేష్ అని ఆయన ప్రశంసించారు.ముందు భవిష్యత్తులో మరెంతో మందికి రక్తాన్ని అందించి, ప్రాణాలను కాపాడి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను చేపట్టి ఇంకా మునుముందు మెరుగైన సేవలు అందిస్తూ, మరికొంతమంది రక్తదాతలను తయారు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పుల్ల శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ రవీందర్, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గమే సమస్యకు పరిష్కారం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



రాజీమార్గమే సమస్యకు పరిష్కారమని ఏఎస్ఐ అశోక్ తెలిపారు. కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నటువంటి కేసులలో ఇరుపక్షాల వారిని పిలిచి. రాజీ చేసు కోవాలని, క్షేత్రస్థాయిలో ఉన్న కేసుల పరిష్కారాన్ని లోక్ అదాలత్ లో అవ కాశాన్ని వినియోగించుకోవాలన్నారు కల్లూరు గ్రామంలోని కొన్ని కేసుల విచారణ జరిగిందన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకుని ఇరువురికి అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో పోలీసు అధికారులు రాజేశ్వర్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి


### పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్

**గోవిందరావుపేట**



**ప్రభాతవార్త,** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వలన తమ ప్రాణాలను కాపాడుకోవచ్చని, శనివారం నాడు ఎస్ఐ కమలాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, వెయ్యి రూపాయల హెల్మెట్ ఖర్చు కోసం వెనుక అడుగు వెయ్యొద్దని, మీ గమ్యాన్ని సురక్షి తంగా చేరాలంటే హెల్మెట్ కంపల్సరిగా తలకు ఉండాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు సురక్షి తంగా ఇంటికి వెళ్లడమే ప్రధాన ధ్యేయంగా భావించాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ఆకస్మికంగా ప్రమాదం జరిగినపుడు ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని అన్నారు. వాహనదారులు వేగాన్ని నియంత్రించుకుంటూ సురక్షి తంగా ప్రయాణించాలన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వడం వలన ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. వాహనాదారులు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోతే జరిమానా తో పాటు వాహనాలు సీజు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు నిరక్ష ్యంగా ప్రయాణించకుండా సురక్షి తంగా ఇంటికి చేరడం వలన ఇంటిల్లిపాదీ ఆనందంగా ఉంటారని అన్నారు. ప్రాణం విలువ తెలుసుకొని ప్రయాణించాలని ఎస్ ఐ కమలాకర్ కోరారు.

# కోరుట్ల వార్త



## మంత్రి వివేక్ కు ఘన సన్మానం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



రాష్ట్ర కార్మిక ,మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అంబేద్కర్ సంఘం, కాంగ్రెస్ నాయకులు ఆయనను హైదరాబాద్లోని వారి నివాసంలో శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేక్ వెంకటస్వామి మునుముందు రోజుల్లో మరెన్నో ఉన్నంత పదవులు చేపట్టాలని ఆకాంక్షి ంచారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ఉమ్మడి జిల్లాలో ఇద్దరు దళిత ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వడాన్ని హర్షిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జాతీయ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు .ఇద్దరు మంత్రులు దళితుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ను మంత్రి వివేక్ తో పాటు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, ఇంద్రాల హరీష్, బత్తుల నరేష్, ఉయ్యాల శోభన్, సిరికొండ రాములు, బలిజ సంతోష్ కుమార్, గురు మంతుల సత్తయ్య, సామల వేణుగోపాల్, పసుల సాయి తదితరులు ఉన్నారు.

## సర్జికల్ షాప్ ను ప్రారంభించిన జువ్వాడి

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణ ఝాన్సీ రోడ్డు లో కొత్తపల్లి రంజిత్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రాజరాజేశ్వరి నూతన మెడికల్ అండ్ సర్జికల్ షాప్ ను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, తెలంగాణ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి లు శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా నిర్వాహకులు జువ్వాడి నర్సింగరావు, మానాల మోహన్ రెడ్డి లను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాదర్, మండల అధ్యక్షుడు కొంతం రాజం, పిఎసిఎస్ చైర్మన్ ఎలిసెట్టి భూమిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు సంగ లింగం, ఎంబెరి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హెల్మెట్ ధరించి వాహనం నడపాలి

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోతే జరిమానాతో పాటు వాహనాలు సీజ్ చేస్తామని వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు హెచ్చరించారు. శనివారం ఆయన స్థానికంగా పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు సంభవించినప్పుడు హెల్మెట్ వారి ప్రాణాలను కాపాడుతుందని, అలాగే మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానులపై సైతం కేసులు నమోదు చేస్తామన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు, వెహికల్ ధ్రువపత్రాలు లేకుండా వాహనాలను నడిపితే జరిమానా విధించనున్నట్లు ఆయన తెలిపారు.

## పదవి విరమణ పొందిన హోంగార్డ్ రామస్వామికి ఆత్మీయ వీడ్కోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పోలీస్ శాఖలో హోంగార్డ్‌గా గత 33 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రామస్వామి ని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు గారు పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అన్నారు.సుధీర్ఘకాలం విధులు నిర్వహించి పదవివిరమణ చేసిన సేవను మరువమని, పదవివిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ సైదులు , ఆర్ ఎస్ ఐ సుమన్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నెమలిని అటవీశాఖ అధికారులకు అప్పగించిన మాజీ కౌన్సిలర్ చాంద్ పాషా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ఫారెస్ట్ నుండి తప్పిపోయి వచ్చిన నెమలి నీ కుక్కల నుండి కాపాడిన మాజీ కౌన్సిలర్ చంద్ పాషా ,టి ఆర్ నగర్ యువకులు, సంబధిత ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి, చికిత్స అనంతరం ఫారెస్ట్ లో విడుదల చేయడం జరిగింది,ఎక్కవన్యప్రాణులు ఆపదకు గురైన ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వవలసిందిగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నరేష్ తెలిపినారు, అలాగే నెమలి సమాచారం ఇచ్చిన యువకులను అభినందించారు.

## లోక్ అదాలత్‌లో పలు కేసులు పరిష్కారం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జాతీయ లోక్ అదాలత్ లో మొదటి అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి సుగాలి నారాయణ వాకర్ అసోసియేషన్ జగిత్యాల,ఎలక్షన్ కేసు ను రాజీ కుదుర్చడం జరిగింది పిటిషనర్ అడ్వకేట్ మారిశెట్టి ప్రతాప్ రెస్పాండెంట్ అడ్వకేట్ బండ భాస్కర్ రెడ్డి మరియు కాక్షి దారులు, ఇతర అడ్వకేట్స్ పాల్గొన్నారు.

## వేట వెంకటేశ్వర స్వామికి మొక్కుల చెల్లింపు

మహబూబాబాద్ టౌన్,జూన్14,(ప్రభాతవార్త):

మహబూబాబాద్ మండలం శనిగపురం గ్రామంలో ప్రజలు వనభోజనాలు వెళ్లారు. ఈ సందర్భంగా ప్రసిద్ధి చెందిన వేట వెంకటేశ్వరస్వామికి మొక్కులు చెల్లించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీదేవి భూదేవి సమేతంగా స్వామివారు గుట్టపై వెలిశారన్నారు. ప్రతియేటా మృగశిర కార్తె మొదటి, రెండో శనివారం గ్రామస్తులంతా కలిసి వనభోజన మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారన్నారు. భక్తుల కొంగుబంగారంగా, కోరిన కోర్కెలు తీర్చే దైవంగా ప్రజలు కొలుస్తారన్నారు.

## వార్డు అభివృద్ధి కోసం ఎమ్మెల్యేగా వినతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని 12వ వార్డు ఉప్పరపేట నాయకులు వార్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు శనివారం నాడు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. జగిత్యాల పట్టణంలోని 12వ వార్డు ఉప్పరిపేట్ లో సీసీ రోడ్డు, విద్యుత్ స్తంభాలు, డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అంద చేయగా, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల కేటాయింపుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిన్నేని ప్రవీణ్ రావు, అక్రముద్దీన్, రాజేందర్ రంజిత్ ఉన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ని కలిసిన మున్నూరు కాపు సంఘ సభ్యులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ బాలపల్లి గ్రామ మున్నూరు కాపు సంఘ సభ్యులు శనివారం రోజున ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో కలిసి బాల పెల్లి గ్రామంలో మున్నూరు కాపు సంఘానికి స్థలం ఉన్నదని మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గంగారెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## టి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ముఖేష్ కన్నా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రథ సారధి టి పి సి సిఅధ్యక్షులు బొమ్మ. మహేష్ కుమార్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసిన టీపీసీసీ సేవాదళ్ సెక్రటరీ బోగోజీ. ముకేష్ ఖన్నా...ఈ సందర్భంగా 22న బీహార్ లో జరగబోవు కాంగ్రెస్ సేవాదళ్ శిక్షణ శిబిరానికి ఎన్నికైన ముకేశ్ ఖన్నా ను అభినందించి సేవాదళ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని అన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

బయ్యారం,జూన్14,(ప్రభాతవార్త):

ఆదివాసీ, మావోయిస్టులను అకారణంగా ఆపరేషన్ కగార్ పేరుతో హతమారుస్తున్నారని వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని పిఒడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊకే పద్మ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వెంకట్రాంపురంలో కామ్రేడ్ దొరన్న స్మారక భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అటవీ సంరక్షణ నియమాలు 2022పేరుతో ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న అనేక రకాల ఖనిజ సంపదను కార్పోరేట్ సంస్థలకు, బహుళజాతి కంపెనీలకు కట్టబెట్టడం కోసమే ఆదివాసిలను, మావోయిస్టులను హతమారుస్తున్నారని ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగం పెర్కొన్న హక్కులను అమలుచేయకుండా ప్రజాస్వామ్య హక్కులను హరించి వేస్తున్నారని ఆరోపించారు. మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వానికి చర్చలకు మేము సిద్ధమని లేఖలు పంపించినా లెక్కచేయకుండా యదేచ్చగా నిర్బంధకాండను ఉపయోగిస్తూ ఏజెన్సీ ప్రాంతాల్లో యుద్ధ కాండను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. జూన్ 17న హైద్రాబాద్‌లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చింతలక్ష్మి, సమ్మక్క, లక్ష్మి, అనసూర్య, విజయ, గౌతమి, లక్ష్మి, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.




## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

రక్త దానం మహాదానం అని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు.శనివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవంను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలో రక్తదానం చేస్తున్న 12 మందిని హరి ఆశోక్ కుమార్ సన్మానించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ రక్త వర్గాలను కనుక్కున్న శాస్త్రవేత్త లాండ్ స్టీనర్ జయంతిని పురస్కరించుకుని ఏటా జూన్ 14 న ప్రపంచ రక్తదాతల దినోత్సవంగా నిర్వహిస్తారన్నారు.ప్రాణాపాయం లో ఉన్న తెలియని వ్యక్తుల కోసం తమ రక్తాన్ని దానం చేసే వారిని గౌరవించి వారికి కృతజ్ఞతలు తెలుపడమే ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యమన్నారు.భారత ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం మన దేశంలో 47,81 లక్షల నమోదిత రక్త దాతలున్నారన్నారు.ఆరోగ్యవంతమైన వారు ప్రతి 3 నెలల కు ఒక సారి రక్త దానం చేయొచ్చని ,ఇది ప్రాణాలను కాపాడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కే ఎ.సత్యనా రాయణ,దదిండిగాల విఠల్,,సింగం గంగాధర్,నారాయణ, దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తుంగూరు ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

బీర్‌పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూరు గ్రామంలో ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలలో శుక్రవారం రోజున ప్రధానోపాధ్యాయురాలు హేమలత ఆధ్వర్యంలో బడిబట కార్యక్రమం లో బాగంగా పిల్లలకు ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ చిన్నపిల్లలకు పాఠశాలలో చదువుల తల్లి సరస్వతి మాత ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని పూజా కార్యక్రమాలు నిర్వహించి అక్షరాభ్యాసం నిర్వహించినట్లు తెలిపారు. పిల్లలకు ఆటపాటలతో పాటు అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్నామని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలు ముద్దు ప్రైవేట్ పాఠశాలలు వద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ శ్రీవాణి, ఎంఈఓ నాగభూషణం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు హేమలత, నీరజ, రజిత, జనార్ధన్, అక్షయ్, నారాయణరెడ్డి, అంగన్వాడీ టీచర్స్ గంగా లక్ష్మి మ ,రమాదేవి విజయలక్ష్మి మ మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ టౌన్,జూన్14,(ప్రభాతవార్త):

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అంగన్వాడీల హక్కులను హరించి వేస్తుందని హక్కుల పరిరక్షణకై జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. శనివారం ఏసుమల్ల సంపూర్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్మికులు సాధించుకున్న 29కార్మిక చట్టాలను రద్దుచేసిన నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చిందని విమర్శించారు. ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసే నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడిలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ధరలు తగ్గించాలని చేపట్టిన సమ్మెలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి ధార స్నేహబిందు, నాయకులు మల్లికాంబ, స్వరూప, శైలజ,

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ**

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు**

మెట్ పల్లి, ప్రభాతవార్త:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా చూస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలోని 21,22,23 వార్డులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను ఇటీవల అందజేయడం జరిగిందని, ఇందులో భాగంగా లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని, ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పాటు పడే ప్రభుత్వం అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన



లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడమే కాకుండా, అర్హులైన లబ్ధిదారులు అందరికీ కూడా రేషన్ కార్డులు మంజూరు చేస్తూ, రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేపట్టిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు జెట్టి లింగం, తిపిరెడ్డి అంజిరెడ్డి, ఎర్రోళ్ల హనుమాండ్లు, యామ రాజయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, కొమ్ముల రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో అప్పీల్ ఉండదు

**జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్**

మెట్‌పల్లి టౌన్ ప్రభాత వార్త:



లోక్ అదాలత్ లో పరస్పరం రాజీ చేసుకున్న కేసుల్లో అప్పీల్ ఉండదు అని జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో ఆయన మాట్లాడారు. కేసుల విచారణలో ఇరు పార్టీలు లోక్ అదాలత్ లో రాజీ పడటం వలన ఇరు పార్టీలు కూడా పై కోర్టుకి వెళ్లే అవకాశం లేదన్నారు. దీనివల్ల కేసుల్లో శాశ్వత పరిష్కారం తో పాటు, సత్వర న్యాయం లభిస్తుందన్నారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో భారీ సంఖ్యలో కేసులు పరిష్కారం కావడంలో కృషి చేసిన న్యాయవాదులకు మరియు పోలీసులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజెల్లి రాందాస్, ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, స్పోర్ట్స్ సెక్రటరీ బిగుల్లా శంకర్, లైబ్రరీ సెక్రటరీ పులి నర్సయ్య, లోక్ అదాలత్ సభ్యులు జేడి సుధాకర్, కాజీపేట స్రవంతి, రాజేష్ శెట్టి, మ్యాన నరహరి, నీరటి రమణ, గడ్డం ప్రశాంత్ రెడ్డి, బత్తుల భరత్, సంగం సాగర్, మరియు బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది ఉన్నారు.

**లోక్ అదాలత్ లో మొత్తం 207 కేసుల పరిష్కారం**

శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో మొత్తం 207 కేసులు పరిష్కారం అయినట్టు సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్ డి. నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీనియర్ సివిల్ కోర్టులో 4 కేసులు, జూనియర్ సివిల్ కోర్టులో 203 కేసుల్ని ఈ రోజు తీసివేసినట్టు చెప్పారు. 203 కేసుల్లో 96 కేసులు ఎస్టీసి ఉన్నట్టు తెలిపారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్త దాతలకు సన్మానం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ రక్తదాతల అనుసంధాన కర్తలను శనివారం పట్టణంలోని లిమ్రా గార్డెన్ లో ఘనంగా సన్మానించారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజు 38000 మందికి రక్తం అవసరం అవుతుంది. ఆ రక్తాన్ని ఎటువంటి కృత్రిమ పరికరాలతో తయారు చేసేది కాదు, ఒక మనిషి నుండి మరొకరికి స్వయంగా రక్తాన్ని తీసి పేషెంట్ కు ఎక్కించడం జరుగుతుంది. అలాంటి రక్తాన్ని అవసరం అయినప్పుడు రక్తదాతలను పంపించే రక్తదాతల అనుసంధాన కర్తలను అమ్మా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పుల్ల శ్రీనివాస్ ఐఎంఎ పట్టణ అధ్యక్షులు డా. గంగా సాగర్ ఐఎంఎ ప్రధాన కార్యదర్శి డా. రవి లను ఘనంగా సన్మానించడం జరిగిందని నిర్వాహకులు శ్రీనివాస్ తెలిపారు. ఐఎంఎ అధ్యక్షులు డా.గంగా సాగర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు నిండిన యువతి, యువకులు ఎలాంటి



అనుమానాలు, అపోహలు లేకుండా రక్తదానం చెయ్యవచ్చు అని తెలిపారు రక్తదానం పట్ల అవగాహన కల్పించడం కోసం ఐఎంఎ ఆధ్వర్యంలో పూర్తి సహకారం అందిస్తామని అధ్యక్షులు గంగాసాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను అభినందించి సన్మానించడం జరిగింది.

## పరస్పర రాజీతోనే సమస్యలు పరిష్కారం

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:

కక్షి దారులు పరస్పరం రాజీ పడటం ద్వారానే సత్వర న్యాయం జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. కేసుల విచారణలో జాప్యాన్ని నివారించడానికి ఇరు పార్టీలు రాజీ పడటం ఉత్తమం అని అన్నారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో భారీ సంఖ్యలో కేసులు పరిష్కారం కావడంలో కృషి చేసిన న్యాయవాదులకు మరియు పోలీసులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సులో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజ శేఖర్, సంయుక్త కార్యదర్శి గజెల్లి రాందాస్, ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, లైబ్రరీ సెక్రటరీ పులి నర్సయ్య, డివిజనల్ పోలీస్ అధికారి ఎ. రాములు, సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ లోక్ అదాలత్ సభ్యులు వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, కాజీపేట స్రవంతి, సంకోజీ తనూజ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.



# మెట్‌పల్లి వార్త

## స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా మహేష్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా వంగల మహేష్ ఎన్నికయ్యారు. పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్ష, కార్యవర్గ రెండు సంవత్సరాల కాలపరిమితికి పట్టణంలోని వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో శనివారం ఎన్నికలు నిర్వహించి, కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అధ్యక్షుడు వంగల మహేష్ తో పాటు, ఉపాధ్యక్షుడిగా శ్రీపాద సతీష్, ప్రధాన కార్యదర్శి తోగిటి విద్యాసాగర్, సహాయ కార్యదర్శి కలికోట లక్ష్మణ్ లు ఎన్నికైనట్లు, కోశాధికారిగా మాల్యాల శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ..స్వర్ణకార సంఘం అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకెళ్తానని, తన ఎన్నికకు సహకరించిన స్వర్ణకార సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో ఎన్నికల అధికారులు దురిశెట్టి లక్ష్మీనారాయణ వారి, నాంపల్లి శ్రీనివాస్, గన్నారం నర్సింహచారి, ఇల్లెందుల ప్రవీణ్, మెటుపల్లి ఇరు వ్యాపార సంఘాల నాయకులు, సభ్యులు, స్వర్ణకార సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సహాయం

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం గొర్రెపల్లి గ్రామానికి చెందిన మాదం నాగరాజు ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మరణించడంతో, మండలానికి చెందిన అఖిల భారత యాదవ మహాసభ సభ్యులు అందరూ కలిసి దాతల రూపంలో విరాళాలు వసూలు చేశారు. వారికి ఇద్దరు కూతుర్ల పేర్లతో ఇండియన్ పోస్టల్ ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా అకౌంట్ ఓపెన్ చేసి ఒక కూతురికి 75 వేల చొప్పున 150000 పోస్ట్ ఆఫీస్ లో వారి పేర్ల మీద జమ చేయడం జరిగింది ఇట్టి మొత్తాన్ని వారు మేజర్ అయ్యేవరకు తీయకూడదు అనే ఉద్దేశంతో వారి పెండ్లి సమయంలో వారికి చేయూతగా ఉంటాయని ఈ విధంగా చేసినట్లు అలాగే పెద్ద కూతురుని ఆరో తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాభ్యాసానికై ఉచిత విద్యకు తగిన సహాయం అందిస్తామని తెలియజేశారు. అఖిల భారత యాదవ మహాసభ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధన రేకుల సంతోష్ యాదవ్ మండల అధ్యక్షుడు సంగ గంగరాజాం రాజా గంగారం అంజయ్య ప్రవీణ్ నరసయ్య రాజేందర్ రాజం మల్లేష్ ప్రసాద్ రాజన్న అన్ని గ్రామాల సభ్యులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

నర్సంపేట, జూన్ 14, ప్రభాతవార్త:

ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా నర్సంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏఎస్ఆర్‌సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ 27వ సారి రక్తదానం చేశారు. వారిని హాస్పిటల్ ఆర్ఎంవో డా.గణేష్ అభినందించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్‌లో రక్తనిల్వలు తగ్గిపోతున్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు రక్తదానం చేసి రక్త నిల్వలు పెంచి ప్రాణదాతలు కావాలన్నారు.

# సిరిసిల్ల వార్త



# రాజకీయ కక్ష సాధింపుతోనే కేటీఆర్ కి నోటీసులు

..ముస్తాబాద్,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేటీఆర్ కి నోటీసులు ఇవ్వడంపై తీవ్రంగా మండిపడ్డ కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్.కాంగ్రెస్ ప్రభుత్వం నోటికివచ్చిన హామీలన్నీ ఇచ్చి ప్రజలను నమ్మబలికి గద్దెనెక్కిన తర్వాత, పాలన చేతగాక తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న తీరును ప్రజలల్లో ఎండగడుతున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైన కక్షసాధింపు చర్యగా రేవంత్ రెడ్డి చేతిలో కీలుబొమ్మలగా పనిచేస్తున్న ఏసీబీ మరోసారి నోటీసులు ఇచ్చిందని అన్నారు. ఫార్ములా ఈకార్ రేస్ నోటీసులపై స్పందించిన కేటీఆర్ తను లైవ్ డిటెక్టర్ పరీక్షలకు సిద్ధంగా ఉన్నానని, ఓటుకు నోటు అంశంలో రేవంత్ రెడ్డి కేసు కూడా ఏసీబీ దగ్గర విచారణలో ఉన్నందున లైవ్ డిటెక్టర్ పరీక్షలకు రేవంత్ సిద్ధంగా ఉండాలన్న సవాలును స్వీకరించి రేవంత్ రెడ్డి దమ్ముంటే పరీక్షలకు రావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అసమర్ధన పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి అందినకాడికి దండుకొని పక్కకు జరగాలని రేవంత్ రెడ్డి, తన ప్రభుత్వం చూస్తున్నట్టుగా అనిపిస్తుందని, దయచేసి తెలంగాణ



ప్రజలంతా కూడా జాగ్రతులు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు వంగూరు దిలీప్, సీనియర్ నాయకులు ఎండి.జహంగీర్, కేటీఆర్ సేన సోషల్ మీడియా ఇంచార్జ నరేంద్ర చారి, కేటీఆర్ సేన ఎల్లారెడ్డిపేట ఇన్చార్జ్ సాకీర్, మండల ప్రధాన కార్యదర్శి మనీష్, సురేష్, శేఖర్ చారి, రాజు, మల్లేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ముస్తాబాద్, ప్రభాతవార్త:

మండలం తెర్లుమద్ది గ్రామంలో శనివారం ఉదయం విషాదకర సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బైతి రాజయ్య (50) అనే వ్యక్తి ఇంటి వద్ద స్నానం చేయడానికి వెళుతుండగా.. ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలను సేకరిస్తున్నట్లు ఎస్సై గణేష్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

గంభీరావు పేట,ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించాలనే లక్ష్యంతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు ఇల్లు నిర్మించి సొంతింటి కల నెరవేరుస్తుందని అన్నారు. ఎవరు ఎన్ని తప్పుడు మాటలు మాట్లాడిన అట్టి అపోహలకు నమ్మవద్దని అన్నారు. ఇండ్ల నిర్మాణ పనులకు ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందని మంజూరైన ఇండ్లను త్వరిగతిన పూర్తి చేసుకోవాలని కోరారు. చేస్తుందని,నియోజకవర్గ నించార్జీ కే కే మహేందర్ రెడ్డి గారు ప్రత్యేకంగా చొరవ కరికే భూదవ్వ నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఆర్థికంగా సహాయం అందిస్తూ మహిళా గ్రూపులో చేర్పించి రూ. లక్ష అందివ్వడానికి సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అధికారులకు చెప్పడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోమిరిశెట్టి తిరుపతి, నాయకులు పర్ష హనుమాండ్లు, ఎల్లారెడ్డి పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి లు తమ వంతు ఆర్థికంగా సహాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షుడు కురెల్లి రామచంద్రం, మాజీ సర్పంచ్ పూజం భూమరాజు, మాజీ ఎంపీటిసి పర్సరాములు, ఎర్ర కిషన్ గౌడ్, వేణు, రమేశ్ నాయక్, రాజయ్య, సత్తయ్య, తిరుపతిచారి లతోపాటు పదుల నాయకులు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు పరిహారం పంపిణీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



వేమ్వులవాడ పట్టణంలో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు శనివారం చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు వేములవాడలోని 10 మందికి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలకు కృషి చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



మహనీయుల ఆశయాలను కృషి చేయాలని, ముందు తరాలకు తెలిసేలా చూడాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా గ్రంథాలయం ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఆదర్శ దంపతులు విగ్రహాలు గ్రంథాలయం ముందర ఎర్పాటు చేసుకోవడం అభినందనీయం అన్నారు. హైదరాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి మహత్మా జ్యోతి బాపులె జీవిత కథ ఆధారంగా నిర్మించిన సినిమాను



చూడటం జరిగిందన్నారు. త్వరలో హిందీ లో ఉన్నా ఆ సినిమాని తెలుగులో అనువదించి పాఠశాలల్లో విద్యార్థులకు చూపెట్టేల తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన మూడు గంటల్లోనే ఆనాటి ప్రగతి భవన్ కు మహత్మా జ్యోతి బాపులె పెరు పెట్టడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో అన్నీ వర్గాలకు ప్రజా ప్రభుత్వంలో సమ న్యాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప తిరుపతి రెడ్డి,జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చొక్కల రాము, బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యకుడు చొప్పదండి ప్రకాష్. నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డ్రైనేజీ నిర్మాణం భూమి పూజ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని శాంతినగర్ రెండవ వార్డులో డ్రైనేజీ నిర్మాణంకు శనివారం సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మడుగు శ్రీదేవి, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, వెంగళ లక్ష్మీ మ్మనరసు, లక్ష్మీ మ్మనారాయణ, కామన్ వనిత, స్వరూప నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షునిగా సంపత్



ఇల్లంతకుంట,ప్రభాతవార్త

కరీంనగర్ డైరీ పాల ఉత్పత్తి దారుల సంఘం గ్రామ అధ్య క్షునిగా ల్యాగల సంపత్ శనివారం ఏక గ్రీవంగా ఎన్ని కయ్యారు. డైరెక్టర్ లుగా రంజాన్, పయ్యావుల కనకయ్య, ల్యాగల నరే ందర్, ఆశీల్ల రాజయ్య, కేతిరెడ్డి రమేష్ రెడ్డి, కరివేద భాగ్య, కోలపురం సుశీల, కేతిరెడ్డి ప్రదీప్ రెడ్డి, కౌటం శ్రీనివాస్, బండారు రవి, కిషన్ రెడ్డి, ఎన్నికయ్యారు. అధ్యక్షులు సంపత్ మాట్లాడుతూ ఉత్పత్తి దారుల సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షున్ని నియోజక వర్గ అధికార ప్రతినిధి పసుల వెంకట్ షాలువాతో సత్కరించారు.

# నూతన ఎస్ ఐ ని కలిసిన దళిత సంఘాల నాయకులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలానికి నూతనంగా విచ్చేసిన ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ ని దళిత సంఘాల నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం నాయకులు ఎస్ ఐ ని షాలువాతో సత్కరి ంచారు.మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు, అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు తడకపల్లి భూమయ్య,సీనియర్ నాయకులు గన్నేరం మల్లయ్య, పసుల వెంకటి, రాగటి మల్లయ్య,పసుల బాబు, పసుల నరేష్,చిట్యాల సంజిత్,బట్టు అనిల్,శనిగరం అనిల్,రజనీకాంత్ పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి

■ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి, ప్రభాతవార్త:**

ధర్మపురి నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం కోసం సత్వరమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అధికారులను ఆదేశించారు.ధర్మపురి పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ గార్డెన్ లో శనివారం ధర్మపురి నియోజకవర్గస్థాయి అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో పాటు జిల్లాకు చెందిన ఉన్నతాధికారులతో మంత్రి లక్ష్మణ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజవర్గంలోని వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తయిన పనులతో పాటు, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధర్మపురి క్షేత్రాభివృద్ధి కోసం కృషి చేస్తానని అలాగే అధికారులు అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. తాగునీరు, తాగునీరు సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్ల వాగు ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి అటవీశాఖ



అనుమతులు పొందేలా అధికారులు కృషి చేయాలని అన్నారు.ఇందుకోసం అవసరమైతే తాను ఢిల్లీ వెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడతానని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు తీసుకువచ్చే బాధ్యత తాను చూసుకుంటానని, పనులు పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గవర్నర్ చేతుల మీదుగా బెస్ట్ మోటివేటర్ అవార్డు అందుకున్న పెద్దపల్లి ఎసిపి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ యాదవ్ బెస్ట్ మోటివేటర్ అవార్డు అందుకున్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డు ఎసిపి అందుకున్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంతోపాటు రక్తదాతలను ప్రోత్సహించడం, ఆయన గతంలో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సిఫారసు మేరకు రాజ్ భవన్ వర్గాలు పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ యాదవ్ సేవలను గుర్తించి, బెస్ట్ మోటివేటర్ అవార్డుకు ఎంపిక చేశారు. ప్రజలకు విశేష సేవలు అందించిన పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ యాదవ్ శనివారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ యాదవ్‌కు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు అభినందనలు, శుభా కాంక్షలు తెలియజేశారు.

# మంత్రి డాక్టర్ వివేక్ వెంకట స్వామికి ఘన స్వాగతం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి తన నియోజక వర్గంకు వెళ్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. జైపూర్ ఎక్స్ రోడ్, ఇందారం, రసూలుపల్లి, భీమారం, లికృష్ణంపేట, చెన్నూరు పట్టణం, రామకృష్ణాపూర్, మందమర్రిలలో భారీ జన సందోహంతో ఘన స్వాగతం పలికారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజలు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చి మంత్రి స్వాగతించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు గజమాలు, డీజేలు, బ్యాండ్ బాజాలు, డ్యాన్సులతో ర్యాలీలను నిర్వహిస్తూ ఘన స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో ప్రజలు స్వయంగా ముందుకు వచ్చి, తమ హృదయపూర్వక ప్రేమను వ్యక్తపరిచారు. చెన్నూరు పట్టణ కేంద్రంలో పలు చోట్ల బాణాసంచా కాల్చి, పూలవర్షంతో మంత్రిని సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ మీరు చూపిన ఈ ప్రేమకు నేను మరింత పని చేసి చూపిస్తానని, ఇసుక దందా పూర్తిగా అడ్డుకున్నానని, నైతికతతో అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. గత ప్రభుత్వాల అవినీతి మూలంగా మీరు నష్టపోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలనలో పారదర్శకత తీసుకువస్తోందని, ప్రతీ గ్రామానికి 50 లక్షల నిధులు కేటాయించనున్నామని, విద్య, ఆరోగ్యం, రహదారులు, ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించబోతున్నామని అన్నారు. సోమనపల్లి గ్రామంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగుతోందని, ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. పర్యటనలో జైపూర్ నుంచి చెన్నూరు వరకు భారీ బైక్ ర్యాలీ





నిర్వహించగా, పలు గ్రామాల్లో స్వాగత సభలు, అభినందన కార్యక్రమాలు జరిగాయి. భీమారం మండల కేంద్రం, గాజ్వేల్, కరీంనగర్, సిద్దిపేట వంటి ప్రాంతాల్లోనూ మంత్రికి అభిమానంతో స్వాగతం పలికారు.

# పదవీ బాధ్యతల స్వీకరణ

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**

సింగరేణి ఆర్జీ 2 డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధిగా పి.అరవింద రావు శనివారం పదవీ బాధ్య తలు స్వీకరించారు. శ్రీరాంపూర్ ఏరియాలో డిజిఎం (పర్సనల్)గా విధులు నిర్వహించి, ఆర్జీ2 ఏరియా పర్సనల్ విభాగం డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధిగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా భాద్యతలు స్వీకరించిన పి.అరవిందరావుని పర్సనల్ విభాగం ఉద్యోగులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. వారు ముందుగా సిబ్బందిని పరిచయం చేసుకొని ఏరియాలో ఉన్న విషయాలు, ఉద్యోగుల



సంక్షేమం, క్వార్టర్లు తదితర విషయాలు తెలుసుకొని ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డివై పిఎంలు వంశీధర్, సిబ్బంది చిప్ప సత్యనారాయణ, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్, రాజగోపాల్ రెడ్డి, మోనిక, మమతా, సమత, దేవేందర్, సతీష్, దేవరెడ్డి తదితరులున్నారు.

## నీట్ 2025 ఫలితాల్లో
# అల్ఫోర్స్‌అఖండ విజయం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**






నీట్2025 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అత్యద్భుత మార్కులు సాధించారనీ అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.శనివారం కరీంనగర్ అల్ఫోర్స్ లో ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన వివరాలు వెల్లడించారు.అందులో వి.శశాంత్రెడ్డి 599 మార్కులు సాధించగా,బి. వర్షిత్ 556,అదిబాపిరోజ్ 553,జె. మైథిలి 535, యమ్.డి. అఫ్నాన్ 513, బి. భువనకృతి 508,ఏ. సాత్విక 507, జె. అనూష 500 మార్కులకు మార్కులు సాధించినట్లు తెలిపారు.నీట్ కోచింగ్ లో డాక్టర్స్ 30 ప్రత్యేక ప్రోగ్రామ్ ద్వారా కోచింగ్ అందించిన మూడవ సంవత్సరములో అల్ఫోర్స్ విజయపరంపర కొనసాగుతుందన్నారు. 8 మంది విద్యార్థులు 500, అపై మార్కులు సాధించడము విశేషమని అన్నారు.సుమారుగా 100 మంది విద్యార్థులు వివిధ ప్రతిష్టాత్మక మెడికల్ కళాశాలలలో సీట్లు సాధించగలరని తెలిపారు.పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల అకుంటిత దీక్ష, పట్టుదల మరియు కృషి వల్ల ఇంతటి ఘన విజయం సాధించడం జరిగిందన్నారు. తక్కువ మంది విద్యార్థులతో అధికముగా సీట్లు సాధించడం అల్ఫోర్స్ విజయాలకు నిదర్శనమన్నారు. నీట్ అయిన ఐఐటి అయిన విద్యార్థులను విజయమార్గంలో నడిపిస్తున్న సంస్థ అల్ఫోర్స్, ఇంతవరకు ప్రకటించబడిన అన్ని ఫలితాలలో అల్ఫోర్స్ ముందంజలో ఉండడం జరిగిందనీ తెలిపారు.తెలంగాణ రాష్ట్రములో విద్యాభివృద్ధికై కృషి చేస్తున్న అల్ఫోర్స్ నీ తల్లిదండ్రులు ప్రోత్సహిస్తూ, తమ పిల్లలను అల్ఫోర్స్ చేర్పిస్తున్నందుకు వారికి మన స్ఫూర్తిగా కృతజ్ఞతాభినందనలు తెలియజేస్తున్నానీ చెప్పారు.రాబోయే కాలములో అత్యధిక మంది విద్యార్థులను మెడికల్, ఐఐటి,ఎన్.ఐ.టిలలో సీట్లు సాధించే విధముగా తీర్చిదిద్దుతామన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఇంతటి విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉద్యమ కారుల ఆధ్వర్యంలో చండీ యాగం

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని శ్రీ తపాలా లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఆవరణలో నేటి నుండి రెండు రోజులపాటు చండీయాగం చేపడుతున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి తెలిపారు. తాపాల లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు తిరునగిరి వెంకటాద్రి ఆధ్వర్యంలో..ఉదయం నుండి పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. లోక కళ్యాణార్థం శ్రీ చండీ రుద్ర సహిత సుదర్శన నరసింహ మహా యాగము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయము 9 గంటలనుండి మధ్యాహ్నం 1:30 వరకు వేద స్వస్తి వాచకములు, గోపూజ, గణపతి పూజ,!! పుణ్యాహవాచనము, ఋత్విక్ వరణము, రక్షాబంధనము, పంచగవ్య ప్రాశనము, అఖండ దీపారాధన, యాగశాల ప్రవేశము, అరణి, అగ్ని మధనము, అగ్ని ప్రతిష్ట, నవగ్రహ, యోగిని, క్షేత్రపాలక,సర్వతోభద్ర, మండప దేవత స్థాపన,పూజలు, ఆరగింపు, తీర్థప్రసాద గోష్టి తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జగిత్యాల రాష్ట్ర నాయకులు రవిందర్ రెడ్డి, ఎడ్ల జోగిరెడ్డి, ఐల ప్రసన్న, పోతు జ్యోతి రెడ్డి, భూమా సదానందం, నోముల శ్రీనివాస్ గౌడ్, గోషెట్టి సంజు,దేవునూరి అంకూస్, మొగిలి, శ్రీధర్, భూడిద వినోద్ కుమార్, ల్యాగల బాపు రెడ్డి,బొజ్జ ఎల్లయ్య,మెంగని చంద్రశేఖర్ ఉద్యమ కారులు, తదితరులు ఉన్నారు.

# అల్ఫోర్స్ గ్రాడ్ గాలా 25 గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

కరీంనగర్ సీతారాంపూర్ లోని పియం కన్వెన్షన్లో శనివారం అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పి.జి. కళాశాల అల్ఫోర్స్ గ్రాడ్ గాలా 25 పేరిట గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు విశిష్ట అతిథిగా శాతావాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్, ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి లు విచ్చేసి, కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని జీవితంలో ఉన్నత ఆశయాలను రూపొందించుకొని దానికి అనుగుణంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల విలువను గూగుల్ సంపూర్ణం చేయదని, ఉపాధ్యాయుల విలువను గుర్తించాలన్నారు. పరీక్షలలో చీటింగ్ దేశాన్ని వినాశనం చేసే దిశలో నడిపిస్తుందన్నారు.దేశ యువతను పటిష్ఠం చేసేలా యూనివర్సిటీ విద్యను మరింత పటిష్ఠం చేసేలా చర్యలు ప్రతిపాదిస్తున్నట్లు వివరించారు. ముఖ్యఅతిథి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నతంగా ఎదగడానికి ప్రతి విద్యార్థిని పోస్ట్ గ్రాడ్యుయేషన్ పోస్ట్రాడ్యుయేషన్,రీసెర్చ్ తోపాటు గవర్నమెంట్ ఉద్యోగ సాధనకు కృషి చేసేలా సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 25 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తమ కళాశాల విద్యార్థినుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా కళాశాలలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. విద్యార్థినుల నైపుణ్యాభివృద్ధితో పాటు కాలేజి విద్యార్థినుల ఉద్యోగకల్పన ప్రతి సంవత్సరం 200 మందికి దోహద పడుతున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో 2022 నుండి 2024లో






గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థినుల అందరికి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందంతో పాటు 500 మంది గ్రాడ్యుయేషన్ విద్యార్థినులు పాల్గొన్నారు..

# విద్యను వ్యాపారంగా మార్చిన శ్రీ చైతన్య పాఠశాలలు..

- **నిబంధనలు పాటించకపోతే శ్రీ చైతన్య పై దాడులు చేస్తాం**
- **ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**

**తిమ్మాపూర్-ప్రభాతవార్త:**

తిమ్మాపూర్ మండలంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల పేరుతో పుస్తకాలు అమ్ముతూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని శ్రీ చైతన్య పాఠశాలలు విజ్ఞాన కేంద్రాలుగా కాకుండా వ్యాపార కేంద్రాలుగా మారాయని శ్రీ చైతన్య పాఠశాలలు నిబంధనలు పాటించకపోతే ఆ పాఠశాలలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భౌతిక దాడులు చేస్తామని ఒక్క రూపాయి ఎక్కువ ఫీజులు వసూలు చేసిన ఊరుకునేది లేదని రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి హెచ్చరించారు శనివారం ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో తిమ్మాపూర్ మండల కేంద్రంలో శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం పాఠశాల పేరుతో అధిక ధరలకు పుస్తకాలు అమ్మడాన్ని నిరసిస్తూ ఆ పాఠశాల పుస్తక స్టోర్స్ సెంటర్ ముందు ధర్నా చేయటం జరిగింది. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలలు విద్యాశాఖ నిబంధనలు పాటించడం లేదని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం పుస్తకాలను అధిక ధరలకు అమ్ముతూ తల్లిదండ్రుల వద్ద నుండి వేలాది రూపాయల వసూలు చేస్తున్నారని తమ పాఠశాల స్టోర్ లోని పుస్తకాలు కొనాలని



విద్యార్థులు తల్లిదండ్రులకు బెదిరిస్తున్నారని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం తోక పేరు అయిన టెక్నో పేరుతో ప్రచారం చేస్తూ ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండా అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తున్నారని విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య పాఠశాలలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా ఒక్క రూపాయి ఎక్కువ వసూలు చేసిన ఊరుకునేది లేదని ఆ పాఠశాలపై భౌతిక దాడుల్లోకి దిగుతామని మణికంఠ రెడ్డి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి మామిడిపల్లి హేమంత్ జిల్లా కార్యవర్గ సభ్యుడు నూనావత్ శ్రీనివాస్, జిల్లా నాయకులు సందీప్ రెడ్డి, జ్ఞానేశ్వర్, మచ్చ పవన్,వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు

# మోడీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి

- **బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్ రెడ్డి**
- **వేగురుపల్లిలో బిజెపి మండల స్థాయి సంకల్ప సభ**

**మానకొండూర్, ప్రభాతవార్త:**

నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వేగురుపల్లి గ్రామంలో బిజెపి మండల స్థాయి సంకల్ప సభ మండల అధ్యక్షులు కంది రాజి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ..ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు, కొండపలకల మాజీ ఎంపీటీసీ గుర్రాల వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం సంకల్పం సహ కారంలో భాగంగా మోదీ చేసిన అనేక అభివృద్ధి పథకాలను తెలియజేశారు. దేశ రక్షణ రంగంలో దేశం ఎంతో గాను అభివృద్ధి చెందిందని దీనిలో భాగంగానే ఆపరేషన్ సింధు దేశానికి ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. గరీబ్ కళ్యాణ్ యోజన పథకం అనేక పేద కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం ప్రోగ్రాం మండల కన్వీనర్ పోచంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథి గుర్రాల వెంకటరెడ్డికి ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ గాడిచర్ల భూమయ్య, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి తిరుపతిరాజు, మండల నాయకులు విష కోయిల రమేష్,శీలం కుమార్, మార్కొండ రమేష్ పటేల్, ఆరెల్లి శ్రీహరి, భాష బోయిన ప్రదీప్, మచ్చ రవీందర్, సింగారపు కుమారస్వామి, ముద్దసాని వెంకట రాజా రెడ్డి, ముద్దసాని భాస్కర్ రెడ్డి, పోచంపల్లి రాజు, కనుకుంట్ల కొండయ్య, ఆకుల మధు, వెంకట రాజం, ఆరేపల్లి క్రాంతి, ఉడుత దేవేందర్,గంట్యాల రఘు, రాపాక లక్ష్మణ్, ఉప్పు సాయి నితీష్, అజయ్, ముత్యం వినయ్, దేవేందర్ పెంట రమేష్, తోకల శ్రీనివాస్ రెడ్డి, వీరగోని రాజు, నగునూరి ప్రవీణ్,గుర్రం వంశీకృష్ణ, పోచంపల్లి అనిల్, మహిళా కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## మంత్రి వివేక్‌కు ఘనస్వాగతం పలికిన మాల మహానాడు నాయకులు..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



సిఎం రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో మంత్రి గా బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటి సారిగా చెన్నూరు వెళుతున్న తెలంగాణ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి గారిని శనివారం సిద్దిపేట జిల్లా రంగంపల్లి అమరవీరుల స్తూపం వద్ద జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో పుష్ప గుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య,మాల మహానాడు సాంస్కృతిక శాఖ చైర్మన్ ఎలుక దేవయ్య , కరికె భీమసేన మాల మహానాడు రాష్ట్ర నాయకుడు, డి బిఎఫ్ నాయకుడు శంకర్ జిల్లా నాయకులు అల్లిబిల్లి నరసింహారావు .గుడిమళ్ల సత్తయ్య. అరుట్ల బాలయ్య,వెంకటేశ్వర్లు.తుమ్మ శ్రీనివాస్ మాల మహానాడు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు.

## సుభాష్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

**మానకొండూర్,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని లక్ష్మీ ్మపూర్ గ్రామానికి చెందిన రాపాక



సుభాష్ మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల య్యాయి. శుక్రవారం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సుభాష్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గసిగంటి సంపత్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీకాంత్, రెడ్డి పాక కుమార్ పరామర్శించారు.

## రెడ్డి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘన నివాళి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

ఇటీవలే మరణించిన డాక్టర్ భూంరెడ్డి చిత్రపటానికి, ఎస్ఆర్ఆర్ కళాశాల దగ్గర ఉన్న రాజ బహదూర్ వెంకట్రాంరెడ్డి స్తూపం వద్ద రెడ్డి సంఘాల ఐక్య వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు వంచ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ భూంరెడ్డి కరీంనగర్ ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి అందరి మన్ననాలు పొందారని తెలిపారు. కరీంనగర్ జిల్లా రాజ బహదూర్ వెంకట్రాంరెడ్డి ఫంక్షన్ హాల్ అభివృద్ధి కొరకు ఎనలేని సేవలు చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సంధి తిరుపతిరెడ్డి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కంది శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



# అభివృద్ధే లక్ష్యంగా బిజెపి పాలన

-- వాసాల రమేష్




**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** దేశంలోని సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా మోదీ నాయకత్వంలో బిజెపి పాలన సాగుతుందని బిజెపి నాయకులు వాసాల రమేష్ అన్నారు. శనివారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మోదీ 11 ఏళ్ల సేవా సుపరిపాలన పేదల సంక్షేమం సంకల్ప సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 సంవత్స రాల సేవా, సుపరిపాలన, పేదల సంక్షేమ మార్గంలో ప్రధాని నాయకత్వంతో భారత్ ప్రపంచంలో అనిశ్చితి పరిస్థితిలో ఉన్నప్పటికి భారత్ అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు. గత 11 సంవత్సరాల క్రితం ఆర్థిక 10వ స్థానంలో ఉన్న భారత్ నేడు నాలుగో స్థానానికి నరేంద్ర మోడీ నాయకత్వంలో తీసుకొచ్చారన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్, ఆపరేషన్ సింధూర్ లో భారత సైనిక దళాలు, పాక్ మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలోని తొమ్మిది ఉగ్ర శిబిరాలు, 11 ఎయిర్ బేస్ లను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. నూతన భారత్ ఇప్పుడు కేవలం సమాధానాల సరిపుచ్చదు... దీటుగా ఎదురు దెబ్బతో స్పందిస్తుందన్నారు. బిజెపి జాతీయ భద్రతకు కట్టుబడి ఉందని, అందుకే దేశం ఈరోజు బిజెపికి మద్దతుగా నిలుస్తుందన్నారు. అంత్యోదయతత్వంతో ప్రభుత్వం పని చేస్తుందని, పిఎం గరివబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 81 కోట్ల మందికి ఉచిత ధాన్యం అందిస్తుందన్నారు. స్వచ్ఛ భారత్ ద్వారా 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించడం ద్వారా ఆరోగ్యం గౌరవం పెరిగిందన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా 55 కోట్ల మందికి ఉచిత వైద్యం, నేషనల్ న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ద్వారా దేశం గ్లోబల్ నాలెడ్జ్ పవర్ హౌస్ గా ఎదుగు తుందన్నారు. 15 ఏయిమ్స్, 7 కొత్త ఐఐటీలు, 8 కొత్త ఐఐఎంలు, 490 విశ్వవిద్యాలయాలు నిర్మిం చింది అన్నారు. గత దశాబ్ద కాలంలో రహదారి నిర్మాణం వేగం రోజుకు 34 కిలో మీటర్లకు చేరిందని అన్నారు. జీ 20 అధ్యక్షతతో భారత్ గ్లోబల్ స్థాయిలో ఎదుగుతోందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రజాస్వామ్య బలం సంస్కృతి, వైవిధ్యం, అభివృద్ధి చెందుతున్న దేశాల గొంతుకగా నిలిచిందని పేర్కొన్నారు. వసుదైవ కుటుంబం భావనను గ్లోబల్ ఎజెండాగా మలిచారని అన్నారు. ఒకప్పుడు ఇతర దేశాలపై ఆధారపడే భారత్ ఇప్పుడు ప్రపంచానికి పరిష్కారాలు అందిస్తుందని, కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ మైత్రి డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ విజయవంతంగా అందించడంలో భారత్ ముందు ఉందన్నారు. చంద్రయాన్ - 3 విజయంతో పాటు గగన్ యాన్ సన్నాహాలు కొనసాగుతున్నాయని అన్నారు. ఇది భారత శాస్త్రవేత్తల ప్రతిభ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ఈరోజు మనం ఒక ప్రమాణం తీసుకుంటూ.... ఈ విజయాలను మన హృదయాలలో నిలుపుకుందామని, ఇది కేవలం సంఖ్యలు కాదు, కోట్లాది ఆశల ప్రతిబింబం, గౌరవానికి మళ్లీ జీవం పోసిన విజయ గాధలు అని, ఇది నిజమైన వికసిత్ భారత్ స్ఫూర్తి.... మనమందరం దీన్ని ముందుకు తీసుకుపోవడానికి అమృతకాలంలో ప్రతి భారతీయుడికి నిజం చేయడానికి అంకితభావంతో ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని కూడా కిందిస్థాయి వరకు ప్రజలకు వివరిస్తే ఖచ్చితంగా రానున్న మున్సిపల్ ఎలక్షన్ లో కాషాయ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూర్పాటి రాజు, తూముల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, మాజీ కౌన్సిలర్ పైళ్ళ వెంకట్ రెడ్డి, గంగిశెట్టి రాజు, నల్ల సుమన్, కో కన్వీనర్ బొరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## మల్యాల లో జియో 5జి సేవలు ప్రారంభం

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలో శనివారం జియో 5జి సేవలను ప్రారంభించారు, మల్యాల తదితర ప్రాంతాలలో జియో నెట్వర్క్ ఇప్పుడు అందిస్తున్న అత్యుత్తమ సేవలతోపాటు 5జి సేవలు వినియోగ దారులకు మరింత విస్తరిస్తున్నట్లు, ఈ సేవల వల్ల ఇప్పుడున్న సేవలతో పాటు 5 జి వల్ల అతివేగంగా మొబైల్ నెట్వర్క్ సేవలు వినియోగ దారులకు అందుబాటులో ఉంటాయని జియో నెట్వర్క్ సిబ్బంది పేర్కొన్నారు, ఇందుకోసం మల్యాల లో అత్యాధునికమైన 5 జి సేవలు అందించేందుకు టవర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని విధాల నాణ్యమైన సేవలు అందించేందుకు జియో ఏర్పడిందని, ఇతర నెట్వర్క్లకంటే వేగంగా సేవలందించే జియోను 5 జీ ఆధునికరించామని దీన్ని వినియోదారులు ఆదరించాలని ఈ సందర్భంగా వారు కోరారు, కార్యక్రమంలో నిర్వాహకులు భూక్య రాజేందర్,తో పాటు జియో కరీంనగర్ జెసిఎమ్ శ్రీనివాస్ రెడ్డి విశ్వ ,తిరుపతి, అజయ్ నరేందర్ , జియో డిస్ట్రిబ్యూటర్ భూక్య రాజేందర్ ,స్థానిక నాయకులు భూక్య మంగీలాల్, బిజెపి నాయకులు బొట్ల ప్రసాద్ , కస్తూరి ప్రసాద్, కస్తూరి మహేష్, కస్తూరి ప్రభాకర్, నక్కసత్యం తోపాటు జియో టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా ఉదయాస్తమాన సేవ కార్యక్రమం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ట్ డస్క్ (ఉదయమాస్తమాన సేవ) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక గీతామందిర్‌లో రాధాకృష్ణ కళ్యాణ మండపంలో డాన్ట్ డస్క్ కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గెల్ల కృష్ణవేణి, ఎల్లంకి లచ్చయ్య, ఐపిసి తంగళ్లపల్లి రాజభాస్కం. అయిత రమాదేవి, జెర్సీ సుద్దాల శ్రీనివాస్‌లు హజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఎల్లప్పుడు సేవ కార్యక్రమాలు చేస్తు వస్తుందని, గీతా మందిరం సమీపంలో గరుకుస్తంభం వేసి పూజలు నిర్వహించామన్నారు. చెప్పులు కుట్టేవారికి సన్మానించి, గొడుగు వితరణ చేసినట్లు తెలిపారు. మూడు సిమెంట్ బెంచీలు కొనుగోలు చేసి బస్టాండ్‌లో, సంతోషిమాత ఆలయ సమీపంలో, ఆంజనేయస్వామి (రైల్వేస్టేషన్) సమీపంలో దాతల సహాయంతో ఈ కార్యక్రమాలు చేసినట్లు వాసవి క్లబ్ వారు తెలిపారు. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న వాసవి క్లబ్ వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా అధ్యక్షులు అయితు రమేష్, ప్రధాన



కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్, కోశాధికారి రేణికుంట రాజు, నాయకులు రావికంటి మధుబాబు, రావికంటి నీలకంఠం, గంప సురేందర్, వ్యాంసాని రమేష్‌బాబులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు..

**నియోజకవర్గ సేవర్స్ క్లబ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో మొక్కలు నాటించిన... తరుణ్**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని పిలుపును ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైట్ టీ షర్ట్ మూమెంట్‌లో భాగంగా హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీలో శనివారం యువజన కాంగ్రెస్ నాయకులు శనిగరం తరుణ్ కుమార్ ఆధ్వర్యంలో అనేక మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తరుణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆధేశాలతో నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలోని గ్రామాలలో వర్షాలు మొదలవగానే పెద్ద సంఖ్యలో చెట్ల పెంపకానికి శ్రీకారం చేపడుతామని గ్రామాగ్రామాన యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, పచ్చని చెట్లు భవిష్యత్తు తరాలకు ప్రగతికి మెట్లు అని, తెలియజేస్తామని తరుణ్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు వంతడుపుల కరుణాకర్, శనిగరం మనోజ్, శనిగరం రాము, ఎస్ సిద్దు, నద్దునూరి అవినాష్, చరణ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా నేత్రదాత ఎలిమిల్ల పుల్లయ్య సంస్మరణ సభ

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణానికి చెందిన రిటైర్డ్ ఎంపిడివో నేత్రదాత ఎలిమిల్ల పుల్లయ్య సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు యం. నరహరి ఆధ్వర్యంలో వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ అవయవ, శరీర, నేత్ర దానాలపై అవగాహన కల్పించి జ్ఞాపికను కుమారులు ఎలిమిల్ల రాజేంద్ర ప్రసాద్, సంపత్ కుమార్ లకు అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అతిథులుగా హాజరైన మాజీ మార్కెట్ చైర్మన్ పొల్నేని సత్యనారాయణ రావు, మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్యలు మాట్లాడుతూ ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబానికి, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు




అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి వెంకటేశ్వర్లు (డీలర్), బచ్చు వీరలింగం, వొల్లాల బాపుశెట్టి, యోగా గురువు మొండయ్య, ముస్త్యాల జగదీశ్వర్, సారంగపాణి, చిటికేశి శివానందయ్య, గోలి సాంబశివుడు, పి. రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వాహన దారులు తప్పనిసరిగా హెల్మట్ కలిగి ఉండాలి. ఎస్ఐ రాజ్ కుమార్.

ఏటూరునాగారం రూరల్,జూన్ 14, ప్రభాత వార్త :

స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ఏటూరు నాగారం, చిన్నబోయినపల్లి, రోయ్యూరు, ముళ్లకట్ట, రాంనగర్, శివాపురం, శాపల్లి, నైశక్రాజుపల్లి, చాల్పక గ్రామాలలోని ప్రజలకు ఏటూరునాగారం పోలీస్ వారి విజ్ఞప్తి మరియు హెచ్చరిక ఎపర్స్, ఇన్సూరెన్స్, డ్రైవర్ లైసెన్సు, వాహన లైసెన్స్, తప్పని సరిగా కలిగి ఉండవలెను. 15062025 నుండి స్పెషల్ డ్రైవ్ కండక్ట్ చేసి హెల్మట్ లేని వాహనాలను సీజ్ చేసి ఫైన్ వేయబడును అందరు గమనించగలరని ఎస్ఐ రాజ్ కుమార్ తెలియ చేశారు.

# వెంకటస్వామి కాకా ఆశయాలను కొనసాగిద్దాం

## మంత్రి గడ్డం వివేక్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

స్వర్గీయ మాజీ ఎంపీ కార్మిక నాయకుడు కాకా వెంకటస్వామి ఆశయాలను కొనసాగిద్దామని తెలంగాణ రాష్ట్ర గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తన నియోజకవర్గమైన చెన్నూరుకి వెళ్తున్న క్రమంలోని మార్గ మధ్యంలోని సుల్తానాబాద్ కు చేరుకోగా స్థానిక అంబేద్కర్ సంఘం నాయకులు, పలువురు కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. రాజీవ్ రహదారి ప్రక్కనగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం పూసాల రోడ్డు చౌరస్తా వద్దగల వెంకటస్వామి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంఅభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్క సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందుతున్నాయని పేర్కొన్నారు.



కార్మిక సంఘం నాయకుడిగా కేంద్రమంత్రిగా కాక అనేక సేవా కార్యక్రమాలు తోపాటు ఎంతో మంది కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి భద్రతకు పాటు పడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హవల్దార్ ఆరిఫ్‌కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్సీరూ.25 వేల పోత్సాహకం అందజేత

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఆపరేషన్ సింధూర్ భాగంగా దేశానికి అమోఘమైన సేవలు అందించిన పెద్దపల్లికి చెందిన భారత సేనలో హవల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ ఆరీఫ్‌ను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అభినందించారు. పెద్దపల్లి బీజేపీ కార్యాలయంలో గురువారం రాత్రి ఆరీఫ్‌ను అభినందిస్తూ ఆపరేషన్ సింధూర్‌లో ఆయన చూపిన ధ్యైర్య సాహసాలను కొనియాడారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందించారు. ఆరీఫ్ సేవలకు గుర్తింపుగా ఎమ్మెల్సీ మల్క కొమురయ్య రూ.25 వేల పోత్సాహకాన్ని అందజేశారు. ఈ సహాయం దేశ రక్షణలో ఆయన చేసిన సేవలకు గౌరవ సూచకంగా, కృతజ్ఞతాభి వ్యక్తిగా అందజేసినట్లు ఎమ్మెల్సీ కొమురయ్య తెలిపారు. దేశం కోసం పోరాడే సైనికుల సేవలను ప్రతీ పౌరుడు కీర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి, నాయకులు రాంసింగ్, కావేటి రాజగోపాల్, ఫహీం, తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధికార ప్రతినిధిని సన్మానిస్తున్న ఐఎన్‌టియుసి నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 నూతన అధికార ప్రతినిధిని సన్మానించిన ఐఎన్‌టియుసి నాయకులు సింగరేణి ఆర్జీ 1 నూతన అధికార ప్రతినిధిగా పదవీ బాధ్యతలు చేపట్టిన పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డిని ఐఎన్‌టియుసి నాయకులు శాలువా కప్పి, పూలబొకే అందజేసి శనివారం సన్మానించారు. ఉద్యోగుల సంక్షేమం, పారిశ్రామిక సంబంధాలు కొనసాగిస్తూ ప్రగతి పథంలో దూసుకు పోవుటకు వేగవతంగా పనులు పూర్తి చేసేలా ప్రణాళికలతో ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకుల ఎస్.నరసింహ రెడ్డి, సెంట్రల్ ఉపాధ్యక్షుడు కే.సదానందం, ఆర్జీ.1 ఉపాధ్యక్షుడు నాయకులు బి.పోషం, రాజేందర్, కృష్ణ, పుట్ట రమేష్, గుండేటి శ్రీనివాస్, కే.బుచ్చయ్య, పృథ్వీరాజ్, పరశురాం, శంకర్, మల్లికార్జున్ తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, జూన్ 14, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ కార్య క్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని వారికి ఇందిరమ్మ లబ్దిదారు పత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ గృహం అందించడం జరుగుతుందని, పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, అంజనేయ దేవాలయ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధికార ప్రతినిధిని సన్మానిస్తున్న ఐఎన్‌టియుసి నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 నూతన అధికార ప్రతినిధిని సన్మానించిన ఐఎన్‌టియుసి నాయకులు సింగరేణి ఆర్జీ 1 నూతన అధికార ప్రతినిధిగా పదవీ బాధ్యతలు చేపట్టిన పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డిని ఐఎన్‌టియుసి నాయకులు శాలువా కప్పి, పూలబొకే అందజేసి శనివారం సన్మానించారు. ఉద్యోగుల సంక్షేమం, పారిశ్రామిక సంబంధాలు కొనసాగిస్తూ ప్రగతి పథంలో దూసుకు పోవుటకు వేగవతంగా పనులు పూర్తి చేసేలా ప్రణాళికలతో ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకుల ఎస్.నరసింహ రెడ్డి, సెంట్రల్ ఉపాధ్యక్షుడు కే.సదానందం, ఆర్జీ.1 ఉపాధ్యక్షుడు నాయకులు బి.పోషం, రాజేందర్, కృష్ణ, పుట్ట రమేష్, గుండేటి శ్రీనివాస్, కే.బుచ్చయ్య, పృథ్వీరాజ్, పరశురాం, శంకర్, మల్లికార్జున్ తదితరులున్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామికి ఘన స్వాగతం పలికిన పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ, గనులు శాఖ మంత్రిగా నియమితులైన ప్రమాణ స్వీకారం చేసిన మొదటి సారిగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా డాక్టర్ వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పెద్దపల్లి కమాన్ కూడలి వద్ద టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ భూషనవేణి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గజమాల వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అక్కపాక నరేష్, తూముల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పియస్ విజయ్ కుమార్, మాటూరి నర్సయ్య, దొడ్డి స్వామి, ఎన్ఎస్‌యుఐ నాయకులు కోదాది ప్రశాంత్ రాజ్, నాయకులు కవ్వంపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

## డిప్యూటి స్పీకర్‌ను కలసిన పశువైద్యాధికారి కృష్ణకుమార్

*మరిపెడ,జూన్14,ప్రభాతవార్త:*

డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ డిప్యూటి స్పీకర్ పదవీ స్వీకరించిన తర్వాత మొదటిసారిగా మరిపెడకు వచ్చిన సందర్భంగా మండలంలోని ఎడ్జెర్ల పశు వైద్యాధికారి డాక్టర్ మనోహర్ కృష్ణకుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# పెద్దపల్లి వార్త

## వొల్వో డంప్ ట్రక్ శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్ల ప్రదానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



నిరుద్యోగ యువతకు ఓపెన్ కాస్టలలో నడుచు భారీ యంత్రం వోల్వో డంప్ ట్రక్‌పై సింగరేణి ఆర్జీ 1 సిఎస్ఆర్ ఆధ్వర్యంలో ఆపరేటర్ శిక్షణను 54 మంది తీసుకోగా, ఇందులో 47 మంది ఉత్తీర్ణులయ్యారు. శిక్షణ పూర్తి చేసుకొని ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు టిటిసిలో ఎస్ఓటూజిఎం గోపాల్ సింగ్ చేతుల మీదుగా శనివారం సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా ఉన్న సమీప గ్రామ నిరుద్యోగ యువతకు, సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, మాజీ ఉద్యోగ పిల్లలకు ఏదైనా ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించాలనే ఆకాంక్షతో సిఎస్ఆర్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టి వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించి, వారికే కాకుండా వారి కుంటుంబానికి కూడా పరోక్షంగా ఆర్థిక స్వావలంభన కల్పించటం గొప్ప విషయం అన్నారు. సింగరేణి సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన కోసం సుమారు కోటి రూపాయల విలువ గల వొల్వో డంప్ ట్రక్‌పైన ఉచితంగా డ్రైవింగ్ శిక్షణతోపాటు భోజన, వసతి కల్పించి, వారికి నాణ్యమైన శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, టిటిసి ఎస్ఇ అశోక్ కుమార్, వోల్వో డంప్ ట్రక్ కంపెనీ ట్రైనింగ్ మేనేజర్ హరిబాబు, డిప్యూటి పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, రాంబాబు, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం

గోదావరిఖని, ప్రభాతవార్త:



అమెరికాలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నాయకత్వంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ పాల్గొన్నారు. అమెరికా యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకొని తెలంగాణకు తిరిగి వచ్చిన సంద ర్భంగా హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బిఆర్ఎస్ రామగుండం పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఘన స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 3వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, తిలక్ నగర్ పట్టణ అధ్యక్షులు చెలకలపల్లి శ్రీనివాస్, జక్కుల తిరుపతి తదితరులున్నారు.

## సీపీఐ మండల కార్యదర్శిగాసారక శ్రీనివాస్ ఏకగ్రీవం

*బయ్యారం,జూన్14,ప్రభాతవార్త:*

బయ్యారం మండల సీపీఐ మండల కార్యదర్శిగా సారక శ్రీనివాస్ మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. శనివారం మండలంలోని సంతులాల్‌పొడ్ తండాలో జరిగిన మండల సభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో మూడవ సారి అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం మరింత కృషిచేస్తానన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం దళిత బహుజనులు ఐక్యం కండి

**కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెపాక కృష్ణ....!!**


**ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 14** కేతేపల్లి మండల కేంద్రంలో కె.వి.పిఎస్ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రం ఆవిష్కరించారు ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వంటెపాక కృష్ణ మాట్లాడుతూ కట్టంగూరు మండల కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి అని పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి డిమాండ్ చేశారు,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చి దేశంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు పరచాలని కుట్ర చేస్తా ఉంది ఇలాంటి కుట్రలను తిప్పి కొట్టడం కోసం దేశంలోని దళిత బహుజనులంతా ఐక్యంగా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు,ఇప్పటికే బిజెపి



పాలిస్తున్నటువంటి రాష్ట్రాల్లో దళితులపై దాడులు ఎక్కువైనాయని ఆరోపించారు,గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని దళిత విద్యార్థులను అవమానపరిచే విధంగా మాట్లాడడం దారుణమైన విషయం అని అన్నారు ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు వంగూరు వెంకన్న,మండల నాయకులు పెరికే మల్లయ్య, రవితేజ, స్టాలిన్ కెవిపిఎస్ మండల కమిటీ సభ్యులు కోదాటి లూవీస్,నామ మంగమ్మ, బోయిల్ల మరియా పాల్గొన్నారు.

## హైవేల వెంట ఉన్న దాబాల యజమానులు పోలీసుల నిబంధనలు పాటించాలి

**హోటల్స్ దాబాల పరిసరాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి..**
**డాబాలు హోటల్స్‌లో అ సాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు..**
**వాహన యజమానులను గైడ్ చేయటానికి సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకోవాలి..**
**అనుమానిత వ్యక్తులు వాహనాలు దాబాల వద్దకు వచ్చినప్పుడు సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలి.**
**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**




*నల్లగొండ ప్రతినిధి, జూన్ 14 ప్రభాతవార్త:*

జిల్లాలో హైవేల వెంట ఉన్న హోటల్స్, దాబాలు, రెస్టారెంట్ల నిర్వహకుల యజమానులు పోలీసు ల సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని హైవే ల వెంట ఉన్న హోటల్స్, దాబాలు, రెస్టారెంట్ల నిర్వహకుల యజమానులతో సమావేశం నిర్వహించారు. దాబాలు, హోటల్స్ ల యజమానుల సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. వారితో మాట్లాడుతూ ప్రతి హోటల్, దాబాలో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దొంగతనాలు, నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతా యని సీసీ కెమెరాల ప్రాముఖ్య తను వివరించారు. అలాగే హోటల్స్, దాబాలు వద్ద వాహనదారులు ఆగే సమయంలో అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి నియంత్రణకు హైవే పైన వాహనాలు నిలపకుండా, హోటల్స్ వద్ద సరైన పార్కింగ్ ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. వాహనాల రాంగ్ రూట్ ప్రయాణ నియంత్రణకు హోటల్స్ వద్ద సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోవాలని...వాహనదారులకు తగు సూచనలు తెలియ జేయాలని సూచించారు. దాబాలు వద్దకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పోయే వాహన దారుల వివరాలు తీసుకుని సంబంధిత పోలీస్ స్టేషన్ ప్రతి రోజు తెలియజేయాలని అన్నారు. ఎవరి మీదైనా అనుమానం వస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. దాబాలు, హోటల్స్‌లో మద్యం, గంజా విక్రయించడం, సేవించడం వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి హోటల్, దాబాలో మద్యం సేవించరాదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా ఇతర ప్రాంతాల నుంచి మద్యం గంజా ఇతర మత్తు పదార్దాలు తీసుకొని వచ్చి సేవిస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ కి గాని ,డయల్ 100 కి సమాచారం అందిస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, యస్బి సీఐ రాము, యస్.ఐ సైదులు, హోటల్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు బర్కతి కథల పుస్తకావిష్కరణ

*చిట్యాల రూరల్, జూన్ 14, ప్రభాతవార్త :*




చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయుడు, కవి, రచయిత డాక్టర్ సాగర్ల సత్తయ్య రచించిన **బర్కతి** కథల పుస్తకాన్ని నేడు (ఈనెల 15న) నల్లగొండలోని యూటీఎఫ్ భవన్ లో ఉదయం 10 గంటలకు ప్రముఖ సాహితీవేత్తలు, గ్రంథావిష్కర్త డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, ముఖ్య అతిథి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఆవిష్కరించ నున్నారని సృజన సాహితీ సంస్థ అధ్యక్షుడు పెరుమాళ్ల ఆనంద్, పుస్తకా విష్కరణ సమన్వయ కర్త బండారు శంకర్ శనివారం ఒక ప్రకనటలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు మేరెడ్డి యాదగిరి రెడ్డి, డాక్టర్ తండు కృష్ణకౌండిన్య, డాక్టర్ పగడాల నాగేందర్, శీలం భద్రయ్య హాజరుకానున్నారని, జిలాల్లోని కవులు, రచయితలు, కళాకారులు, సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి

*పెద్దవూర జూన్ 14 ప్రభాతవార్త*

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలని ఏవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ జానారెడ్డి అన్నారు. శనివారం స్థానిక పెద్ద వూర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ జానారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన విద్య తో పాటు మెరుగైన సౌకర్యాలను కల్పించి విద్యా ప్రమాణాలు పెంచాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలన్నీ ప్రారంభమైనాయని, ప్రారంభం నాటికి విద్యార్థులకు అందాల్సిన ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లు స కాలంలో అందించాలన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ఉందని గుర్తు చేశారు. పాఠశాలలు పునః ప్రారంభప్రభ అయ్యేనాటికి పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా చూడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉపాధ్యాయుల రేషియోని మైంటైన్ చేయాలని నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు సకాలంలో అందించాలని, డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించాలని ఏబీవీపీ విజ్ఞప్తి చేస్తుందని చెప్పారు.

## కెవిపిఎస్ జిల్లా తరగతులను జయప్రదం చేయాలి

*పెద్దవూర జూన్ 14 ప్రభాతవార్త*

ఈనెల 22, 23వ తేదీలలో కట్టంగూర్ మండల కేంద్రంలో నిర్వహించే కెవిపిఎస్ జిల్లా తరగతి తరగతులను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను అన్నారు. శనివారం కట్టంగూర్ మండల కేంద్రంలో నిర్వహించే కెవిపిఎస్ జిల్లా తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు తరగతులను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను,జిల్లా కమిటీ సభ్యులు దొంతాల నాగర్జున, దొరెపల్లి మల్లయ్య, మండల నాయకులు దుబ్బ పరమేష్,చుక్క రమేష్, తరి రామకృష్ణ, వూర ప్రభాకర్, ఈదయ్య.. తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ నాన్న ఫౌండేషన్ సేవలు అభినందనీయం.

**జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టిప్రోలు యాదగిరి.**

**నిడమనూరు ప్రభాతవార్త జూన్ 14** నిడమనూరు మండలం బంకాపురం గ్రామంలో జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టి ప్రోలు యాదగిరి బంకాపురంలో మాట్లాడుతగ్రామంలో 74 మజ్జిగ పంపిణీ చేసిన అమ్మ నాన్న ఫౌండేషన్ అభినందనీయమని అన్నారు బంకపురం గ్రామానికి చెందిన నిడమనూర్ మోడల్ హైస్కూల్లో ఎస్ఎస్సి ఫలితాల్లో ర్యాంకు సాధించిన బండారు పూజిత, హైస్కూల్లో సాధించిన బూడిద కీర్తన, గురుకుల కళాశాలలో సెకండ్ ఇయర్ లో 980 మార్కులు సాధించిన ఋషి పావని లకు ఒక్కొక్కరికి 10,000/ రూపాయలు చొప్పున. భవిష్యత్తు చదువుల నిమిత్తం నగదు ప్రోత్సాహము అందజేయడం జరిగింది. వికలాంగుడికి అది చూపి అతనికి పారితోష్కం అందజేశారు అనంతరం మజ్జిగ పంపిణీదాతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ, మాజీ సింగిల్ విండో చైర్మన్ రాయపాటి పేరయ్య, శ్రీనివాసరావు, గుండా లింగయ్య, బండారు రామయ్య, సత్యనారాయణ ఇతరులు పాల్గొన్నారు.



## త్రివిధ దళాల సైనికులకు మనం సైతం దేశం కోసం ర్యాలీ

*నిడమనూరు ప్రభాతవార్త జూన్ 14*



నిడమనూరు మండల కేంద్రం లో పార్టీలకు కుల మతాలకు అతీతంగా, యువకులు, మేధావులు, జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు, జాతీయ జెండాలు పట్టుకొని, ర్యాలీ తీస్తూ మనం సైతం దేశం కోసం త్రివిధ దళాల సైనికుల కోసం, వందనాలు, నినాదాలు శనివారం నిడమనూరు పట్టణంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎదుళ్ల వినిల్ రెడ్డి , వెంకట్ నారాయణ రెడ్డి, బాలకోటి రెడ్డి శేఖర్ రెడ్డి, బత్తుల సూరయ్య బొల్లం శ్రీనివాస్, ఉన్నం ఈశ్వర్, సాయి,విజయ భాస్కర్, చాపల వెంకటరెడ్డి, అట్టెం రవీందర్, సైదులు, మహేష్ పులేటి, మహేష్ శంకర్, శివ కృష్ణ, సోమ రపు శ్రీనివాస్ తుకారం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై తక్కువ ఖర్చుతో భూమిని సాగులోకి తేవడం పట్ల రైతు సంతృప్తి

*పెద్దవూర జూన్ 14 ప్రభాత వార్త*

పెద్దవూర మండల కేంద్రం పరిధిలో ఉన్న రైతు బొడ్డు లింగయ్య పొలంలో కంప చెట్లు,చిన్నచిబ్బుండరాళ్లు వుండిపోయి వ్యవసాయానికి ఇబ్బందిగా మారింది.దాంతో ఉపాధి హామీ పనులలో భాగంగా పనులు పనులు చేపట్టి అతి తక్కువ కాల వ్యవధిలో చెట్లను తొలగించి, మొద్దులను తీసి తనకు తనపొలం సేద్యం చేసుకోవడానికి అందించిన ఉపాధి హామీ కూలీలకు, అధికారులకు రైతు బోడ్డు లింగయ్య శనివారం కృతజ్ఞతలు తెలిపారు. సేద్యం చేసుకోవడానికి రైతుకు పొలాన్ని అందించడంతో సదరు రైతు ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కర్నాటి వెంకట్ రెడ్డి, రమేష్, జోగు కోటేష్, జోగు రాజు, కర్నాటి శ్రీరామ్ రెడ్డి, పళ్ళ జయపాల్ రెడ్డి, పుష్పలత, పద్మ, రాజేశ్వరి, సాంబయ్య, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**⊙ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**⊙ అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

వేములవాడ, ప్రభాతవార్త:

ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని 5, 6, 9, 10 వార్డుల్లో పలు సిసి రోడ్లు, సైడ్ డ్రైన్‌లు, పలు అబివృద్ధి పనులకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై శంకు స్థాపన చేసి శనివారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వ హయాంలో పడావు పడ్డ పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పట్టణంలో పలు సామాజిక భవనాలకు నిధులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు చెప్పేది వింటూ ముందుకు పోతున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో మంజూరు చేయని నూతన రేషన్ కార్డులు ప్రజా ప్రభుత్వంలో మంజూరు చేయడం జరిగిందని అన్నారు. వేములవాడ పట్టణంలోట రోడ్డు వెడల్పు కోసం 47 కోట్లు మంజూరు చేయడం జరిగిందని



తెలిపారు. త్వరలోనే రోడ్డు వెడల్పు, ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్లు రాని వారు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని అన్నారు. మరో విడతలో తప్పకుండా ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా వేములవాడ పట్టణ, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండిరాజు, పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మాజీ కౌన్సెలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు.

# పేదల సంక్షేమమే మోడీ లక్ష్యం

**⊙ బిజెపి మండల అధ్యక్షులు బాలాజీ**

ప్రభాతవార్త కొనరావుపేట:

పేదల సంక్షేమమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష ్యమని బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ అన్నారుకోనరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ గారి 11 ఏళ్ల సుపరి పరిపాలన సందర్భంగా వికసిత్ అమృత్ కాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమ కార్యక్రమం నిర్వహించారు ఈ సమావేశంలో మాట్లాడుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అందజేశారని అ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాల రాబోయే స్థానిక సంస్థలఎన్నికల్లో బిజెపి ముందంజలో ఉంటుందని ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారని అన్నారుఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జింక వెంకటి, మాజీ సర్పంచ్ జిన్నాలనిల్, అనుపటి. బాపురెడ్డి, అంబోజి లక్ష్మీ ్మనారాయణ, బైరగోని సురేష్ గౌడ్. దుర్గం తిరుపతి,సురభి సురేష్



రావు, వికాస్ భారత్ కన్వీనర్ బర్కం రమేష్,కో కన్వీనర్ చీకటి మధు, చింతల పరుశురాం, సోమిశెట్టి నాగరాజు, అవురం తిరుపతి,కాసర్ల అఖిల్, చల్ల జితేందర్ రెడ్డి, బోయిని నరసయ్య ,పొన్నం మహేష్, గుండా శ్రీకాంత్, జెలేందర్ కడర్ల వికాస్, పాలకుర్తి శ్రీను,యశోద రాజు, పిల్లి వెంకటేష్ , రాపెల్లి శ్రీనివాస్,మల్లవేణి విజయ్,అన్నబోయిన్ అభి, బైరాగోని శ్రీను, అక్కమల్ల శంకర్, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# సమాజ సేవా కార్యక్రమాలు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ కు ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మంది వాకర్స్ కు రక్త పరీక్షలు నిర్వహించి ఫలితాలు తెలిపారు. పెద్ద పాపయ్యపల్లి శివారులోని మంథనపల్లి గ్రామంలో గల పంచముఖ ఆంజనేయ దేవాలయంకి ప్లాస్టిక్ నీటి ట్యాంక్ ని అందించారు. మానసిక దివ్యాంగులను గుర్తించే కిట్ రూ. 1500 ను నిపిడ్ సంస్థకు అందజేశారు. రిటైర్డ్ ఆర్మీ జవాన్ రామస్వామి ని సత్కరించారు. చెప్పులు కుట్టే రాజయ్యకు సన్మానం చేసి నిత్యావసర వస్తువులను అందించారు. సరస్వతి పథకం కింద 100 లాంగ్ నోట్ బుక్స్ ని నిరుపేద విద్యార్థులకి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమురవెల్లి హరిప్రసాద్, ఉపాధ్యక్షులు మండల యాదగిరి, కోశాధికారి శ్రీనివాసరెడ్డి, పంజాల శ్రీధర్, బత్తుల రాజలింగం, మాజీ అధ్యక్షులు రమేష్, క్లబ్ ఇంచార్జి కృష్ణవేణి, లచ్చయ్య, రీజియన్ చైర్మన్ కృష్ణ, అయిత రమ, జోనల్ చైర్మన్ నంగునూరి శైలజ, అధ్యక్షురాలు డాక్టర్ నార్ల అర్చన, చీకోటి త్రివేణి, ఎంపటి సతీష్, మోహన్, బుర్ర కుమార్, కెక్కర్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ఎంపికి పోటీలను విజయవంతం చేయాలి

**-మండల విద్యాధికారి అనురాధ**

నల్లబెల్లి, జూన్ 14, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోని హాకింపేట కరీంనగర్ అదిలాబాద్‌లో ఉన్నటువంటి క్రీడా పాఠశాలల్లో 2025- 26వ విద్యా సంవత్సరం కోసం నాల్గో తరగతి ప్రవేశాల కొరకు స్పోర్ట్స్ స్కూల్ మండల స్థాయి ఎంపిక పోటీలను విజయవంతం చేయాలని మండల విద్యాధికారి అనురాధ పేర్కొన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్స్ మండల స్థాయి ఎంపిక పోటీలు ఈ నెల 18న మండలంలోని రుద్రగూడెం కాకతీయ బ్రిలియంట్ స్టార్ ఇంగ్లీషు మీడియం పాఠశాల ఆవరణంలోని క్రీడా మైదానంలో ఉదయం 9గంటలకు స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతి ప్రవేశానికి సంబంధించిన మండల స్థాయిలో 9 అంశాలలో శారీరక సామర్థ్యానికి సంబంధించిన ఎంపిక పోటీలు బాలబాలికలకు నిర్వహించబడుతాయన్నారు. ఎంపిక పోటీలలో పాల్గొనదలచిన బాలబాలికలు 1-09-2016 నుండి 31-08-2017 మధ్య జన్మించిన వారై ఉండాలని అదేవిధంగా నాల్గొ తరగతి చదువుతున్న వారు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన బాలబాలికలు ఈ నెల 15 (నేడు) సాయంత్రంలోగా తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకొని అన్ని ధృవీకరణ పత్రాలతో ఈ పోటీల్లో పాల్గొనాలని ఆమె కోరారు.

## సకాలంలో వ్యాదినిరోధక టీకాలు వేయించాలి

*మహబూబాబాద్ టౌన్,జూన్14,ప్రభాతవార్త:*

ప్రజలకు సకాలంలో వ్యాది నిరోధక టీకాలు వేయించాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని కంకరబోడ్, ఇందిరా నగర్ కాలనీలోని సెంటర్లను సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తిమోపాస్, బ్లీచింగ్ ఫౌడర్‌ను వేయించాలన్నారు. ఈ సీజన్‌లో వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వ్యాదులను అరికట్టాలని, ఇంటింటా సర్వే నిర్వహించాలని, దోమ తెరలను వాడాలని తెలిపారు.

# వేములవాడ వార్త



## ఎన్గల్ గ్రామంలో కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం

**⊙ శ్రమదానంతో ముందుకొచ్చిన యువకుడు**

చందుర్తి జూన్ 14 ప్రభాతవార్త:



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో వర్షాకాలంలో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా గ్రామ ప్రజల సమస్య పరిష్కారం కోసం ఇదే గ్రామానికి చెందిన బత్తుల ఏలియా అలియాస్ వసంత్ బిప కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు, గ్రామం నుండి పూసర్ల గడ్డకు వెళ్లేందుకు కాలనీ ప్రజల కోసం వసంత్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి ముందుకు వచ్చాడు ఒర్రెకు ఇరువైపులా పిల్లర్ల ను ఏర్పాటు చేసి పనులు చేపట్టాడు, బాటసారులు వెళ్లేందుకు మాత్రమే తక్కువ ఖర్చుతో బ్రిడ్జిని నిర్మిస్తున్నాడు, బ్రిడ్జి నిర్మాణం కోసం వసంత్ గ్రామంలో కొంత విరాళాలను సేకరిస్తున్నాడు, గ్రామంలో వేసవిలో చలివేంద్రం ఏర్పాటు ఇతర సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తుంటాడు, గ్రామంలోపూసర్లగడ్డ ప్రజలు వర్షాకాలంలో ఇబ్బందులు పడకుండా ఈ బ్రిడ్జిని నిర్మిస్తున్నట్లు నిర్వాహకుడు వసంత్ తెలిపారు, గ్రామంలో కేబుల్ బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించిన యువకుడు వసంత్ ను గ్రామస్తులు అభినందించారు.

## ప్రమాదం జరుగుతే.! పట్టించుకుంటారా..

ప్రభాతవార్త కోనరావుపేట:



ప్రమాదం జరుగుతే కానీ పట్టించుకోరా అని లూజు వైర్లతో ఇబ్బందులు పడుతున్నామని కొనరావుపేట మండలం రాజన్న గొల్లపల్లి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రధాన రోడ్లపై లూజు వైర్లు వేలాడుతు న్నాయని విద్యుత్అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని గతంలో లూజు వైర్లు తెగి ఇండ్ల మీద పడ్డాయని ఆందోళన చెం దారు. వేలు కింది వైర్లు కిందికి ఉండడంతో రోడ్డుపై నడిచే వాళ్లు భయపడుతూ నడు స్తున్నారు ఈ విషయమై సెస్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది వెంటనే లూజు వైర్లను తొలగించి ప్రమాద బారి నుండి రక్షి ంచాలని గ్రామస్తులుమాజీ, సర్పంచ్ బొజ్జ వసంత మల్లేశం కోరారు.

## ఓపెన్ స్కూల్‌కు అడ్మిషన్లు ప్రారంభం

ప్రభాతవార్త కోనరావుపేట:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెలంగాణ ఓపెన్ స్కూల్ కు అడ్మిషన్లు ప్రారంభమైనవి అని మండల విద్యాధికారి మురళి నాయక్ తెలిపారు పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేయడానికి 2025, 26 సంవత్సర విద్య సంస్థలకు గాను ఈ నెల 12వ తారీకు నుంచి జూలై 11 వరకు ఓపెన్ స్కూల్ లో చేరడానికి అడ్మిషన్లుతీసుకుంటమని పదవ తరగతి, కానీ ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన వారుచదువుకోవడానికి అవకాశం కలదు 15 సంవత్సరాల వయసు నిండిన వారికి అవకాశం కలదు జూలై 11 వరకు జరిగే అడ్మిషన్లను వినియోగించుకోగలరని ఆయన తెలిపారు అడ్మిషన్ తీసుకునేవారు ధర్మారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్లు తీసుకోవచ్చని అన్నారు కింది ఫోన్ నెంబర్ 9491560739

# సన్న బియ్యం అమ్ముకుంటున్న రేషన్ డీలర్లు..?

**రంగయ్య పల్లెలో రెండు షాపులను సీజ్ చేసిన తహసిల్దార్**

**షాపులో ఉన్న దానికంటే ఎక్కువ బియ్యం ఉండడంతో అవాక్కైనా రెవెన్యూ అధికారులు**

**30 క్వింటాళ్ల బియ్యం మాయం చేసేందుకు సిద్ధమైన డీలర్లు**

**సోమవారం రోజు అధికారికంగా సీజ్ చేస్తామంటున్న ఎమ్మార్వో**

**రేషన్ డీలర్లను తొలగించాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం అంటున్న గ్రామస్తులు**



*రేగొండ జూన్ 15 ప్రభాతవార్త :*

పేద ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ప్రభుత్వానికి మచ్చ తెస్తున్న అధికారులు. సన్న బియ్యం పంపిణీ చేయకుండా పేద ప్రజలకు చుక్కలు చూపిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న రేషన్ డీలర్ల పై చర్యలు తీసుకోవాలంటున్న పేద ప్రజలు. పేద ప్రజల బియ్యాన్ని మాయం చేసేందుకు సిద్ధమైన రేషన్ డీలర్లను గుర్తించిన అధికారులు ఆ షాపులను చూసి చేసిన సంఘటన మండలంలో జరిగింది. వివరాల్లోకి వెళితే మండలంలోని రంగయ్యపల్లి గ్రామంలో రెండు రేషన్ షాపులు ఉన్నాయి. గత నాలుగు నెలల నుండి ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుంది. ఈనెల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూడు నెలల రేషన్ పంపిణీ చేయాలని నిర్ణయించింది. అదేవిధంగా ప్రతి కుటుంబానికి సన్నబియ్యాన్ని మూడు నెలల రేషన్ను అందిస్తుంది. కాగా కొంతమంది డీలర్లు గతంలో లాగా అలవాటు పడి సన్నబియ్యాన్ని కూడా అమ్ముకునేందుకు సిద్ధమయ్యారు. లబ్ధిదారులకు ఎక్కువ ధర చెల్లిస్తామని నమ్మబలికి వేలిముద్రలు వేయించుకొని బియ్యం పంపిణీ చేసినట్లు రికార్డులో రాసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారు. రంగయ్యపల్లి గ్రామంలో రెండు రేషన్ షాపులు ఉండగా 46, నాలుగు నెంబర్ రేషన్ షాపుల్లో డీలర్లు లబ్ధిదారులకు బియ్యం ఇచ్చినట్లు రికార్డులో చూపుస్తూ బియ్యాన్ని పంపిణీ చేయకుండా ఉండడంతో అధికారులు గుర్తించినట్లు తెలిసింది. ప్రజలకు బియ్యాన్ని పంపించకుండా డబ్బులు ముట్ట చెప్పి బియ్యాన్ని మాయం చేసేందుకు రేషన్ డీలర్లు సిద్ధమైనట్లు అధికారులకు తెలిసింది. దీంతో అప్రమత్తమైన అధికారులు శుక్రవారం శనివారం రేషన్ షాపులను తనిఖీ చేశారు. దీంతో రేషన్ షాపుల్లో ఉన్నదానికంటే ఎక్కువ బియ్యం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సుమారు రెండు షాపుల్లో 30 కింటల బియ్యాన్ని మాయం చేసేందుకు సిద్ధమైనట్లు అధికారులు గుర్తించినట్లు తెలిసింది. రెండు షాపుల్లో ఉన్న రికార్డులను స్వాధీనం చేసుకుని ఆత్మకు తాళం వేసినట్లు తెలిసింది. ఈ విషయమై తాసిల్దార్ శ్వేత రావును ప్రభాతవార్త సంప్రదించగా రెండు షాపులకు తాళం వేసింది నిజమేనని తెలిపారు. సోమవారం రోజున అధికారికంగా సీజ్ చేస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా రేషన్ డీలర్లు చాలా ఇబ్బందుల గురి చేస్తున్నారని, బియ్యాన్ని సరిగా పంపిణీ చేయడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సన్న బియ్యాన్ని కూడా తమకు అమ్మలని, లేకపోతే రేషన్ మీకు ఇవ్వమంటూ బెదిరిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. గతంలో లాగా రేషన్ డీలర్లు బియ్యాన్ని నల్ల బజారుకు అమ్మడానికి అలవాటు పడి ప్రజలకు చుక్కలు చూపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై రెండు రేషన్ షాపుల డీలర్ల పై సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు తెలిపారు.

**డీలర్లను కాపాడేందుకు రెవెన్యూ అధికారుల ప్రయత్నాలు**

బియ్యాన్ని మాయం చేసేందుకు సిద్ధమైన రేషన్ డీలర్లను కాపాడేందుకు కొంతమంది రెవెన్యూ అధికారులు సిద్ధమైనట్లు తెలిసింది. మండలంలోని రేషన్ డీలర్ల పై ఒకరిద్దరు రెవెన్యూ అధికారులు ప్రేమ అలకబోస్తున్నట్లు తెలిసింది. నెల నెల రేషన్ ఎంత వస్తుంది, ఎంత పంపిణీ చేయాలి రికార్డులు చేయాల్సిన అధికారులు చూసి చూడనట్లుగా వివరిస్తున్నట్లు ఆరోపణలు వెలివేస్తున్నాయి. రేషన్ బియ్యం పంపిణీ చేసే సమయంలో ఆ వాహనంలో రావాల్సిన రెవెన్యూ అధికారులు షాప్ కు రాకుండానే మైంటైన్ చేస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనాప్పటికీ రేషన్ డీలర్లను కాపాడేందుకు రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. ఈ విషయంపై సీరియస్ గా గ్రామస్తులు కలెక్షన్ దృష్టికి తీసుకెళ్తామని చెప్తున్నారు.

## చేతివాటం ఉంటేనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు

*టేకుమట్ల జూన్ 14 ప్రభాతవార్త*

చేతి వాటం ఉంటేనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని. బహుజన సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి వేల్పుగొండ మహేందర్, బహుజన సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇండ్ల కమిటీల పేరుతో అధికార పార్టీ నాయకులను అన్దాల మెక్కిస్తూ వారు చెప్పిన వారికే ఇండ్లు మంజూరు చేస్తూ గ్రామాలలో లేని వారికి గృహాలు మంజూరు చేస్తూ. వారి నుండి చేతివాటం తీసుకుంటూ నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగాన్ని తప్పుతోవా పట్టిస్తూ నిజమైన నిరుపేదలను ఇందిరమ్మ ఇళ్లకు అర్హులుగా గుర్తించకుండా. గ్రామాలలో లేని వారికి గృహాలు మంజూరు చేస్తూ నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మురారి సదానందం, నియోజకవర్గ అధ్యక్షులు దామోదర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోడపాక విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్14,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఎంపిక పోటీలు శనివారం ప్రారంభమైయ్యాయి. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం.జితెందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ పింగిలి శ్రీనివాస్‌రెడ్డి హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతమైన మహబూబాబాద్ జిల్లాలో బ్యాడ్మింటన్ క్రీడను ప్రొత్సహించి ఇక్కడ క్రీడాకారులను వెలికితీయాలని ఇక్కడ ఈ క్రీడలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ క్రీడా పోటీల్లో 75జట్టు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య, ఉమ్మడి జిల్లా అసోసియేషన్ కోశాధికారి నాగ కిషన్, జిల్లా కార్యదర్శి కొమ్ము రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు వద్దిరాజు వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ సాంబమూర్తి, కోశాధికారి కొప్పుల శంకర్, శ్యామ్, కిషోర్, శ్యాంప్రసాద్, ప్రవీణ్, కోచ్ కుంజ సతీష్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌కు అంతరాయం

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లాలోని అయ్యగారి పల్లి సబ్‌స్టేషన్‌లో మరామత్తుల కారణంగా కురవి, తిరుమలాపురం, అయ్యగారిపల్లి, చింతపల్లి, మాధవాపురం, నల్లెల, మొద్గులగూడెం గ్రామాల్లో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## జిఎంపిఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

*చిన్నగూడూరు,జూన్14,ప్రభాతవార్త:*



గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం జిల్లా 3వ మహాసభలు జూన్ 22 జరుగనున్నం దున మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్‌లు పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలో బొల్లు వెంకన్న, జక్కుల ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ గ్రామాలలో సొసైటి ఎన్నికలు జరుగాల్సిన సమయం మించి పోయిందని ఇప్పటికీ కూడా ప్రభుత్వం సొసైటి ఎన్నికలు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. పశుసంవర్ధకశాఖకు నిధులు కేటాయించకపోవడంతో గ్రామాల్లోని గొర్రెలు, మేకలకు నట్టల మందులు, ప్రభుత్వ మందులు ఏవి కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండడం లేదని దీంతో పెంపకందారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 22న జిల్లాకేంద్రంలోని కంకరబోడ్ ఎస్ఎస్‌వి ఫంక్షన్ హాల్లో నిర్వహించే మహాసభలకు గొల్లకుర్మలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తారి సోమన్న, శ్రీనివాస్, ఎల్లమంద, వెంకన్న, కొమురయ్య, బిక్షపతి, రమేష్, వీరన్న, ఐలయ్య, ఉమేష్, శ్రీను, నాగయ్య, యాకన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**–జిఎంపిఎస్ మండల కమిటీ ఎన్నిక:**

సంఘం మండల అధ్యక్షునిగా సూరబోయిన బిక్షపతి, మండల కార్యదర్శిగా కొమ్ము రమేష్, ఉపాధ్యక్షులు నూకల ఐలయ్య, బొమ్మ లింగమూర్తి, బొల్లు వీరన్న, సహాయ కార్యదర్శులుగా లొడంగి శ్రీను, ఉడుత ఉపేందర్, కొంపల్లి నాగరాజు, కోశాధికారిగా బొల్లు లింగరాజు, సోషల్ మీడియా కన్వీనర్‌గా పచ్చిపాల ఉమేష్, గౌరవ అధ్యక్షులుగా ఆవుల బిక్షపతి, గౌరవ సలహాదారుగా కొమ్ము మల్లయ్య, నూకల గంగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మృతుడి కుటుంబానికి క్వింటా బియ్యం అందజేత

*గార్ల, జూన్14 ప్రభాతవార్త:*

ఇటివల మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన కల్లెపల్లి మైసయ్య కుటుంబానికి రెడ్‌స్టార్ సంస్థ, డివైఎఫ్ఐ ఆద్వర్యంలో ఆర్థిక సహాయంగా క్వింటా బియ్యంను అందజేశారు. రెడ్‌స్టార్ యూత్‌సంస్థ సభ్యులు, డివైఎఫ్ఐ నాయకులు మృతుడి కుటుంబాన్ని సందర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఇంటికి పెద్దదిక్కు కాస్త లేకపోవడం బాధాకరమైన విషయమని, పిల్లలకు బంగారు భవిష్యత్ అందించడానికి ధైర్యంగా ఉండాలని మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో రెడ్‌స్టార్ సంస్థ కన్వినర్ చింత కొండల్‌రావు, సిపిఎం మండల కార్యదర్శి వర్గసభ్యులు వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, మండల కమిటి సభ్యులు చింతమౌనిక, గ్రామశాఖ కార్యదర్శి వంగూరి కొండయ్య, సభ్యులు మందుల వెంకి, వీరభద్రం, నరేష్, చందు, సర్వేష్, కృష్ణవేణి, క్రాంతి, కుటుంబసభ్యులు నాగమణి, వీరన్న, ఉషా, తదితరులున్నారు.



## వాహన దారులు తప్పనిసరిగా హెల్మట్ కలిగి ఉండాలి

**ఎస్ఐ రాజ్ కుమార్**

**ఏటూరునాగారం రూరల్,జూన్ 14, ప్రభాత వార్త :**

పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ఏటూరునాగారం, చిన్నబోయినపల్లి, రోయ్యురు, ముళ్లకట్ట, రాంనగర్, శివాపురం, శాపల్లి, శకరాజుపల్లి, చాల్పక గ్రామాలలోని ప్రజలకు ఏటూరునాగారం పోలీస్ వారి విజ్ఞప్తి మరియు హెచ్చరిక రేపటి నుండి ఆయా గ్రామాల ప్రజలు తమ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మట్ తప్పనిసరిగా ధరించవలెను ట్రిపుల్ రైడ్ ఒకే ద్విచక్ర వాహనం పైన ముగ్గురు వ్యక్తులు ప్రయాణించరాదు అలాగే వాహనాలు కు సంబందించిన పేపర్స్, ఇన్సూరెన్స్, డ్రైవర్ లైసెన్సు, వాహన లైసెన్స్, తప్పని సరిగా కలిగి ఉండవలెను. 15062025 నుండి స్పెషల్ డ్రైవ్ కండక్ట్ చేసి హెల్మట్ లేని వాహానాలను సీజ్ చేసి ఫైన్ వేయబడును అందరు గమనించగలరని ఎస్ఐ రాజ్ కుమార్ తెలియ చేశారు.

# జనంసాక్షి ఎడిటర్ రహమాన్‌పై పెట్టిన కేసు ఎత్తివేయాలి

### ◈ జగిత్యాల జిల్లాలో జర్నలిస్టుల నిరసన

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల జిల్లా తాహసిల్ చౌరస్తా వద్ద శనివారం రోజున జిల్లాప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రెస్ క్లబ్ నుండి తాహసిల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి చీటి శ్రీనివాసరావు మురపల్లి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూజోగులాంబ గద్వాల జిల్లా రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా గ్రామ రైతులు నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘటనతో ఏటువంటి సంబంధంలేని జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా కేసులు పెట్టారన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతులు చేసిన పోరాటాన్ని జనంసాక్షి పత్రికలో కథనాలు ప్రచురిస్తే ఫ్యాక్టరీ యాజమాన్యం



తప్పుడు ఫిర్యాదు ఇచ్చి, అక్రమంగా ఎడిటర్ పై కేసులు పెట్టారన్నారు. ప్రశ్నించే గొంతును నొక్కటం ఏమిటని మీడియా సభ్యులు మండిపడ్డారు. తక్షణమే జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై పెట్టిన కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి లతోపాటు పాత్రికేయులు పాల్గొన్నారు.

# చావు బతుకుల మధ్య ఇడ్లీ కొట్టు నిర్వాకుడు

### ◈ అభ్యంతరం తెలిపిన ఇంటి యజమాని

### ◈ స్మశాన వాటిక హాల్ లోకి తరలించిన బంధువులు

**ధర్మపురి, ప్రభాతవార్త:**

కొన్ని నెలల క్రితం అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ చావు బతుకుల మధ్య ఉన్న ఓ ఇడ్లీ కొట్టు నిర్వాకుడిని ఆసుపత్రి నుండి తీసుకురాగా, ఇంటి యజమాని లోనికి తీసుకువచ్చేందుకు అభ్యంతరం తెలపడంతో బంధువులు స్మశాన వాటిక హాల్లోకి తీసుకు వెళ్లిన సంఘటన స్థానికులను కలచివేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురిలో నివాసముంటున్న రంగు గోపి ఉపాధి కోసం రోడ్డుపై ఇడ్లీ కొట్టు నిర్వహిస్తూ ఇద్దరు చెల్లెళ్లతో కలిసి నివాసం ఉంటున్నాడు. సొంత ఇల్లు లేకపోవడంతో అద్దె ఇంట్లోనే ఉంటూ పేదరికంతో జీవనం సాగిస్తున్నాడు. కాగా కొన్ని నెలల క్రితం గోపి అనారోగ్యానికి గురవడంతో స్థానికులు కొందరు విరాళాలు అందించడంతో తాత్కాలికంగా వైద్య సేవలు చేయించారు. ఇటీవల శరీరంలోని వివిధ అవయవాలు పాడవడంతో హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. కొద్ది రోజులు చికిత్స అందించిన వైద్యులు బతకడం కష్టమని తెలిపిన వైద్యులు తిరిగి ఇంటికి తీసుకెళ్ళమని సూచించారు. దాంతో అతని చెల్లెళ్లు తనను ధర్మపురి కి తీసుకురాగానే గోపి బతకడం కష్టమని భావించిన ఇంటి యజమాని ఇంటిలోకి తీసుకురావడానికి అభ్యంతరం తెలిపారు. దాంతో దిక్కుతోచని స్థితిలో అతడిని స్మశాన వాటిక కు తరలించి అక్కడే ఉన్న హాలులో



పడుకోబెట్టారు. బతికి ఉండగానే స్మశాన వాటికకు తరలించడంతో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సామాజిక మాధ్యమాల్లో సైతం చాలా మంది బాధను వ్యక్తం చేస్తూ పోస్టులు చేశారు. తదుపరి స్థానిక మున్నూరు కాపు సంఘం నాయకులు స్పందించి మున్నూరు కాపు సంఘ భవనానికి తీసుకువెళ్లారు. బాధితుడి సమస్యను తెలుసుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రూ. 10 వేలు సహాయాన్ని అందజేశారు. అలాగే రాష్ట్ర బిజెపి నాయకులు దామెర రాం సుధాకర్ తనవంతుగా రూ. 10500 సహాయాన్ని అందించారు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న గోపి పరిస్థితి మరణం కోసం నిరీక్షి స్తున్నట్టుగా కనిపిస్తుంది.

## రైతులకు వెంటనే రైతు బరోసా డబ్బులు ఇవ్వాలి

**నర్సంపేట, జూన్ 14, ప్రభాతవార్త:**



గత సీజయస్‌లో రైతు భరోసా ఇవ్వని రైతులకు వెంటనే రైతు భరోసా డబ్బులు ఇవ్వాలని మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. శనివారం నర్సంపేట రూరల్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎండాకాలం సీజన్‌లో రైతులకు రైతు భరోసా కేవలం 3 ఎకరాలకు లోపు ఉన్న రైతులకే కొందరికి మాత్రమే రైతు భరోసా వేశారని ఇప్పుడు వానాకాలం సీజన్ మొదలు అవుతుందని గతంలో రైతు భరోసా ఇవ్వని రైతులకు రైతు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతు బందును సమయానికి రైతు ఖాతాలో వేసి రైతులను ఆదుకున్నారని నేటి ముఖ్యమంత్రి ఒక సీజన్ రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేశాడని అదేవిధంగా గత సీజన్‌లో కొంత మంది రైతుకు వేసి చాలా మంది రైతులకు రైతు భరోసా ఇవ్వలేదని ఆరోపించారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు భరోసా బాకి ఉన్న రైతులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## వికసిత్ భారత్‌కి అడుగులు వేస్తున్న దేశం

### –రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

**నర్సంపేట, జూన్ 14, ప్రభాతవార్త:**

వికసిత్ భారత్ వైపు దేశం ముందడుగు వేస్తుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం 11 ఏళ్ల మోది పాలన కార్యక్రమానికి వరంగల్ జిల్లా కో కన్వీనర్ వడ్డెపల్లి నరసింహరాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రేమేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడి చేసిని అభివృద్ధి పథకాలు, సాధించిన ఆర్థిక ప్రగతి పాలనను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామ గ్రామాన మోది ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు చెప్పాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు బిజెపి నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యుల సంఖ్య ప్రకారం ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలన్నారు. 140 కోట్ల మంది భారతీయుల ఆశీస్సులతో, అందరి భాగస్వామ్యంతో మన దేశం వివిధ రంగాలలో వేగవంతమైన మార్పులకు సాక్ష్యంగా నిలిచిందని, సబ్కాసాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాష్ అనే సూత్రాలతో నడుస్తున్న ఏన్‌డీఏ ప్రభుత్వం వేగంతో పాటు సున్నితత్వంతో మార్పులు తీసుకువచ్చిందన్నారు. ఆర్థిక వృద్ధి నుండి సామాజిక అభివృద్ధి వరకు ప్రజలకు సంబంధించిన అందరిని కలుపుకొని పోయేతత్వంతో సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించామని తెలిపారు. మా సమిష్టి విజయానికి మేం గర్విస్తున్నామని, అదే సమయంలో వికస్ భారత్‌ను నిర్మించడానికి ఆశ, విశ్వాసం, సకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. దేశంలోని పలు రంగాలలో తీసుకువచ్చిన మార్పుల వివరాలను వెల్లడిస్తూ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు, వికాస్‌వాద్‌ను ప్రధాన స్రవంతిలోకి మోడి తీసుకువచ్చారని, ఇదిరాజకీయ చర్చ, 2014లో భారత్ ప్రధానిగా నరేంద్రమోడి ప్రదవీ బాధ్యతలు తీస్వకరించినప్పటి నుండి దేశం తన ప్రతి విధానానికి మార్గదర్శకంగా ఉందని అన్నారు.

# ధర్మపురి వార్త

## సంక్షేమ శాఖల మంత్రిని కలిసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎంఆర్‌పిఎస్,టిఎస్ నాయకులు. ఇటీవల రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ధర్మపురి కి విచ్చేసిన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించిన ఎంఆర్‌పిఎస్, టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గంగాధర నరేష్, రాష్ట్ర నాయకులు రామిలా లక్ష్మణ్, లింగం పెల్లి లక్ష్మణ్ మండల అధ్యక్షులు కలమడుగు అరుణ్, మేడపట్ల చంద్రయ్య, కనుక నవీన్ , చిర్ర లక్ష్మణ్ , చిపెల్లి పోచయ్య జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఘన స్వాగతం పలికిన బారాస నాయకులు

**ఎండపల్లి, ప్రభాతవార్త:**



మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మండల బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. బారాస పార్టీ రజతోత్సవ సంబరాల్లో భాగంగా అమెరికాలోని డల్లాస్ లో జరిగిన ఉత్సవాలలో పాల్గొని శనివారం స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా వారిని మండల బారాస అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో మండల నాయకులు కార్యకర్తలు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో ఎండపల్లి మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి రాజారాంపల్లి మాజీ ఎంపీటీసి సభ్యులు గాజుల మల్లేశం, శానబండ గ్రామ శాఖ అధ్యక్షులు గాదం భాస్కర్ తెలంగాణ ఉద్యమకారులు పడిదం వెంకటేష్, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చేగువేర జయంతి వేడుకలు

**ఎండపల్లి, ప్రభాతవార్త:**



మండలంలోని గుల్ల కోటలో అమరవీరుల స్థూపం వద్ద చేగువేర యూత్ ఆధ్వర్యంలో చేగువేర 97 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రా మంలో యువతకు అవగాహన కల్పించే విధంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొవ్వొత్తులతో ఘన నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేగువేర జీవితం యువతకు ఆదర్శప్రాయమని కొని యాడారు. ఈ కార్యక్రమంలో నాగరాజు రాజేశం నరేష్ రషీద్ అఖిల్ ప్రశాంత్ ఈశ్వర్ శ్రీకాంత్ ఆదర్శ్ ప్రవీణ్ మహేష్ వంశీ సాయి మనోజ్ ఆదిత్య మధుకర్ జీవన్ అజయ్ రవి అభిలాష్ అనిల్ నాగరాజు రాజేశం తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల్లో సైతం కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యంగా పని చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కో ఆప్షన్ సభ్యులు



**వేములవాడ, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల్లో సైతం కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యంగా పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని తాటికొండ రాజయ్య ఫంక్షన్ హాల్‌లో వేములవాడ మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్ 200 మందితో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ విప్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలోకి రావడం మళ్లీ తిరిగి సొంత ఇంటికి వస్తున్నట్లుగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ థకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతీ ఒక్కరికి అందేలా ఊడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మిరాజ్యం, కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దైత కుమార్, కృష్ణ, నాగరాజు, తోట రాజు, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి, నాయకులు కూరగాయల కొమురయ్య, బింగి మహేష్, పుల్కం రాజు, గూడూరి మధు, పాత సత్యలక్ష్మి, ఫిర్ మహమ్మద్, బాశెట్టి రవీందర్, పులి రాంబాబు, ఇప్పపూల అజయ్, ముకుంద రెడ్డి, ఎర్ర శ్రీనివాస్, ముప్పిడి శ్రీధర్ తదితరులున్నారు.

# క్రీడలలో గెలుపోటములు సహజం

- ఓటమితో కృంగి పోవద్దు... కృషి చేస్తే విజయం సొంతం
- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్





**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

క్రీడలలో గెలుపు ఓటములు సహజ మని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జగిత్యాల జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలను శనివారం ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజం...నేటి సమాజం లో విద్య తో పాటు క్రీడలు చాలా ముఖ్యం..జగిత్యాల క్లబ్ ఇండోర్ స్టేడియం నిర్మాణం లో కొంత సహకారం అందించడం జరిగింది.జగిత్యాల జిల్లా కేంద్రంలో బ్యాడ్మింటన్ స్టేడియం అభివృద్ధికి రాష్ట్ర బ్యాడ్మింటన్ అధ్యక్షులు మంత్రివర్యులు శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.క్రీడాకారులు రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షి ంచారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో క్రీడలకు పెద్ద పీట.స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి గారు కృషి చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులకు రాష్ట్రం అండగా ఉంటుందని అన్నారు.అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడాకారులు రాణించాలని లక్ష ్యం గా ముఖ్యమంత్రి పని చేస్తున్నారు.జగిత్యాల నియోజకవర్గ పరిధిలో క్రీడాకారులకు,క్రీడా మైదానాలు సౌకర్యాలకు తన వంతుగా కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ రాంగోపాల్ రెడ్డి, అధ్యక్షులు డా.రామకృష్ణ,కార్యదర్శి రామ్మోహన్ రావు,జాయింట్ సెక్రటరీ రమణ, జిల్లా మెంబర్ రామచందర్ రావు,నాయకులు ముస్కు నారాయణ రెడ్డి, కుసరి అనిల్,సత్యం,నక్కల రవీందర్ రెడ్డి, బాల ముకుందం,కిషోర్ నవీన్ విజయ్ బుమన్న సీ ఐ కరుణాకర్,చేట్పల్లి సుధాకర్ ,తోట మల్లికార్జున్,కూతురు రాజేష్,కూతురు శేఖర్,దుమాల రాజ్ కుమార్, ఎల్ జీ రమేష్,ములసపు మహేష్, రంగు మహేష్, చిట్ల మనోహర్ జంగిలి శశి, సంకే మహేష్,వంశీ బాబు, ఆరిఫ్,ప్రవీణ్ రావు,గంగాధర్,వెంకన్న,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో 33వ వార్షికోత్సవానికి ఏర్పాట్లు పూర్తి..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయం హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాలతో పాటు పర్కాల, చిట్యాల, మొగుళ్లపల్లి, కాల్వశ్రీరాంపూర్ మండలాల ప్రజల కొంగు బంగారంగా భక్తాంజనేయస్వామి భక్తులచే పూజలందుకుంటున్నారు. ఈ నెల 18వ తేది బుధవారం రోజున 33వ వార్షికోత్సవ ప్రత్యేక ఉత్సవాలకు ఆలయ కమిటీ అధ్యక్షులు బొద్దుల రవీందర్, పాలకవర్గ సభ్యులు ఆలయాన్ని సర్వంగా సుందరంగా ముస్తాబు చేసారు. 18వ తేది ఉదయం 6గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఆలయంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు శేషం వరప్రసాద్ తెలిపారు. ఉదయం 6.30నిమిషాలకు గణపతిపూజ, పుణ్యవచనం, రక్షబంధనం, ఋత్విగ్వరణం, స్థాపిత మంటపరాదన, కుంకుమార్చణలతో పాటు 8.30 నిమిషాల నుండి అగ్ని ప్రతిష్ట గణపతిపూజ, సుబ్రహ్మణ్య రుద్రహోమంలు, నవగ్రహహోమంలు, శ్రీ హనుమాన్ మూలమంత్ర హోవనం, బలిప్రదాణం, పుర్ణాహుతి ఉంటుందని అర్చకులు వివరించారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ఆలయ ప్రాంగణంలో మహాఅన్నదాన వితరణ ఉంటుందని తెలిపారు. ఈ ఉత్సవం రోజున బ్రహ్మశ్రీ విజయభార్గవ శర్మ చేతులమీదుగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడుతాయని ఆలయ అధ్యక్షులు బొద్దుల రవీందర్ తెలిపారు. ఆంజనేయాస్వామి భక్తులు స్వామి వారి అనుగ్రహం కోసం అధిక సంఖ్యలో హాజరుకావాలని రవీందర్ విజ్ఞప్తి చేసారు.

# గూడు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మిస్తాం

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి, ప్రభాతవార్త:**






పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, గూడు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇస్తామని ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన సమావేశంలో ధర్మపురి మండలానికి చెందిన 699 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష ్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తుందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వ పక్షాన ఇసుక ఉచితంగా సరఫరా అవుతుందని అన్నారు. లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులను తొందరగా ప్రారంభించుకొని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఎవరైనా ఉంటే తమను సంప్రదించాలని సూచించారు. ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన ఓ లబ్ధిదారుడి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్,ఇరిగేషన్ సి ఈ సుధాకర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో మండల పరిషత్ సముదాయ భవనం

- వర్షానికి కురుస్తున్న భవనం
- భయం భయంగా ఆధార్ సెంటర్ నిర్వాహణ

**చందుర్తి జూన్ 14 ప్రభాతవార్త:**





చందుర్తి మండల పరిషత్ కార్యాల ఆవరణంలో సముదాయ భవనం వర్షానికి పైకప్పు పెచ్చులూడి కురుస్తుంది, మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో టెలిఫోన్ ఎక్స్చేంజ్ కోసం1990 భవనాన్ని నిర్మించారు, 35 సంవత్సరాల క్రితం నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరి వర్షానికి కురవడంతో భవనం ప్రమాదకరంగా మారింది, టెలిఫోన్ ఎక్స్చేంజ్ ఈ భవనం నుంచి తొలగించడంతో ఇందులో ఆధార్ సెంటర్ ను నిర్వహిస్తున్నారు, భవనం పైకప్పు పెచ్చులూడి ప్రమాదకరంగా మారడంతో ఆధార్ కేంద్రానికి వచ్చే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు, ఇప్పటికైన భవనానికి మరమ్మత్తులు చేపట్టాలని, లేనిచో ఈ కేంద్రాన్ని వేరే చోటికి మార్చాలని మండల ప్రజలు కోరుతున్నారు,